Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

| విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:22 | మంగళవారం | మే 27, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/- |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No.14 | Issue No.22 | Tuesday | 27 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana






# అరెస్టులే.. అరెస్టులు..

-జగనన్నా... ఏమిటన్నా ఇది..?
-మీ జమానాలో లో జైలు కెళ్ళేది ఎంత మంది..
-ఐఏఎస్ లెందరున్నారు...అయ్యా ఎస్ లెందరున్నారు...!
-ఈ జైళ్ళ కథ జగన్ మీద కోపంతోనేనా..
-నిజంగా ఇన్ని తప్పులు చేసారా...

**-అధికారం ఉందని అడ్డదారులు త్రొక్కరా..**
**-ఐదేళ్ల పాలనలో అంతా అవినీతి మయమేనా...**
**-రాజకీయాలంటే ఇంత నీచమా...!**
**-మంత్రులంటే ఇన్నిముష్టి పనులు చేస్తారా...**
**-వీరేనా ప్రజాస్వామ్య పరిరక్షకులు...**
**-ఈ జైలు కథలకు ముగింపు పడేదెన్నడో...**

(రామమోహన్ రెడ్డి)

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజకీయ , అధికార వ్యవస్థ లతో విసిగి వేసారి పోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయుల పాలనను గుర్తు చేసుకుంటారని ఆనాడే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పిన విదంగా నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూడా ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలు అంటే భ్రష్టుపట్టి పోయాయా అన్న ఆలోచన కు వస్తుంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఎంత అంధకారంలో ఉందో అర్ధమవుతుంది. ప్రజా సేవ పేరుతో ప్రజల ఆస్తులు ఇలా దోపిడీ చేస్తున్న నేతల చూస్తే వీరేనా ఈ ప్రజల తలరాతలను మార్చేది అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత ప్రభుత్వం లో నిజంగా ఇంత భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగాయా లేదా అన్నది ప్రక్కన పెడితే ఏ రోజు ఏ నేత జైలు కెళ్తారో తెలియని అయోమయ స్థితిలో నవ్యాంధ్ర ప్రదేశ్ నేతల్లో అలజడి పుట్టడం చూస్తే అవాక్కువతున్నారు నవ్యాంధ్రులు. ఈ రోజు నవ్యాంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అరెస్టుల పర్వం ఎంతో సిగ్గుచేటని చెప్పాలి.ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా నవ్యాంధ్రప్రదేశ్ లో దేశానికి తలమానికంగా ఉన్న ఐఏఎస్ లు అయ్యా ఎస్ అనే వారు కూడా అరెస్ట్ కాబడి జైళ్లలో మగ్గుతుంటే ఇంత అన్యాయపు పాలన అందించారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగత ముఖ్య మంత్రి వైఎస్సార్ అధికారం చేపట్టి తరువాత జరిగిన పరిణామాల నేపధ్యంలో వైఎస్ జగన్ ప్రభావంతో జైలు గేట్లు తెరవడం మొదలు కాగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కూడా జైలు గేట్లు అనేక మంది ఐఏఎస్ ఐపిఎస్ లతో పాటు శాసనసభ లో చట్టాలు చేసే వారు కూడా సంకెళ్లు

మిగతా 2లో

## మైనింగ్ కేసులో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి 14 రోజుల రిమాండ్




ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు

వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వెంకటగిరి కోర్టులో బిగ్ షాక్ తగిలింది. అక్రమ మైనింగ్ కేసులో వచ్చే నెల 9 వరకు వెంకటగిరి కోర్టు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకి మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని తరలించారు. ఇకపోతే అంతకుముందు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని వెంకటగిరి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. అక్రమ మైనింగ్ వ్యవహారంలో ఆదివారం కాకాణిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

సోమవారం భారీ పోలీసు బందోబస్తు మధ్య జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీ నుంచి ఆయనను కోర్టుకు తరలించారు. తొమ్మిది పోలీసు వాహనాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు మధ్య వెంకటగిరికి తీసుకొచ్చారు. న్యాయమూర్తి ఎదుట కాకాణిని హాజరుపరిచారు. పోలీసులు తరపున వాదిస్తున్న కేస్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేదార్ వాదనలు వినిపించగా... కాకాణి తరపున నెల్లూరు జిల్లా వైసీపీ లీగల్ సెల్ లాయర్ రోజారెడ్డి వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి కాకాణికి రిమాండ్ విధించారు. జూన్ 9 వరకు వెంకటగిరికోర్టు కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్ విధించింది.

మిగతా 2లో

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు



2

## నైరుతి రుతు పవనాలు వచ్చేశాయ్

**ఏపీ, తెలంగాణ ప్రాంతాల్లో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు - అంచనా వేసిన సమయం కంటే ముందుగానే నైరుతి రుతుపవనాల రాక**



# భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం

**ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది... భారత్ ఊరుకుంటుందా? ఈ మోదీ ఊరుకుంటాడా?: ప్రధాని మోదీ**

పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ
పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి
దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం
కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ

న్యూఢిల్లీ: దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు."విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి.

మిగతా 2లో



## దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టాం

**గుజరాత్‌లోని దాహోద్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన**
సుమారు రూ.24 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన
**దేశీయ తయారీ రంగం వేగంగా వృద్ధి చెందుతోందని వెల్లడి**
రెండు కొత్త రైళ్లతో పాటు, ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రం ప్రారంభం

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో పర్యటించి, సుమారు రూ.24 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని, దేశ తయారీరంగం వేగంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

మిగతా 2లో

## ప్రభుత్వం కీలక నిర్ణయం - వైఎస్సార్ జిల్లా పేరు మార్చుతూ జీవో జారీ

వైఎస్సార్ జిల్లాకు మళ్లీ పాత పేరు
'వైఎస్సార్ కడప జిల్లా'గా మార్పు
ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మార్పు


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వైఎస్సార్ జిల్లా పేరును 'వైఎస్సార్ కడప జిల్లా'గా పునరుద్ధరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పునకు సంబంధించి ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తాజాగా జీవో విడుదలైంది.వివరాల్లోకి వెళితే, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మరణానంతరం కడప జిల్లాకు ఆయన జ్ఞాపకార్థం 'వైఎస్సార్ కడప జిల్లా'గా నామకరణం చేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 'కడప' పదాన్ని తొలగించి కేవలం 'వైఎస్సార్ జిల్లా'గా వ్యవహరించడం మొదలు పెట్టింది. ఈ చర్యపై అప్పట్లో ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలతో పాటు పలు రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.




మిగతా 2లో

## గోదావరిలో ఎనిమిది మంది గల్లంతు... చంద్రబాబు, పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

ముమ్మిడివరం సమీపంలో గోదావరిలో 8 మంది యువకులు గల్లంతు
శుభకార్యానికి హాజరై స్నానానికి వెళ్లగా ఘటన
కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందినవారిగా గుర్తింపు



2

ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు
జిల్లా కలెక్టర్ తో మాట్లాడిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ప్రజాభూమి

## - వైఎస్సార్ జిల్లా పేరు మార్చుతూ జీవో జారీ

మొదటిపేజీ తరువాయి

జిల్లా చారిత్రక గుర్తింపును తొలగించారనే విమర్శలు వెల్లువెత్తాయి.గతంలో, చంద్రబాబు ప్రతిపక్ష నేత హోదాలో జిల్లాలో పర్యటించిన సందర్భంలో, తాము అధికారంలోకి వస్తే జిల్లా పేరును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తాజాగా, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ కూడా ఈ అంశంపై ముఖ్యమంత్రికి లేఖ రాశారు. పేర్ల మార్పుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని, 'కడప' అనే పదాన్ని తొలగించి కేవలం వైఎస్సార్ జిల్లాగా మార్చడాన్ని ఆయన తప్పుబట్టారు.ప్రజల నుంచి కూడా ఈ విషయమై పలు విజ్ఞప్తులు అందడంతో, రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పేరును తిరిగి 'వైఎస్సార్ కడప జిల్లా'గా మార్చాలనే స్పష్టమైన అభిప్రాయానికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం అనంతరం తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. .

# సంపాదకీయం

## రుతుపవనాల రాకను చెప్పే జగన్నాథుడి ఆలయం.. నీటి చుక్కలతో వర్షాల అంచనా!



భారత దేశం ఆధ్యాత్మికతకు నెలవు. మన దేశంలో అనేక ఆలయాలు, పుణ్య క్షేత్రాలు ఉన్నాయి. అలాంటి ఆధ్యాత్మిక ఆలయాల్లో నేటికీ సైన్స్ చేధించని మిస్టరీలున్నాయి. అలాంటి ఒకటి ఆలయాల్లో ఒకటి జగన్నాథ్ ఆలయం. ఇది ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌కు 50 కి.మీ దూరంలో ఉన్న బెహతా గ్రామంలో ఉంది. ఈ దేవాలయం ప్రత్యేకత ఏమిటంటే వర్షాకాలాన్ని ముందుగానే అంచనా వేస్తుంది. అంటే ఈ ఆలయం ఏ ఏడాదిలో ఎంత వర్షం కురుస్తుందో అది కూడా ఓ ప్రత్యేక పద్ధతిలో అంచనా వేస్తుంది. అందుకనే ఈ ఆలయాన్ని మాన్‌సూన్ టెంపుల్ అని కూడా అంటారు. వర్షం లేదా రుతుపవనాల రాకకు కొన్ని రోజుల ముందు.. ఈ ఆలయ గర్భగుడి పైకప్పు నుంచి నీటి చుక్కలు కారడం ప్రారంభిస్తాయి.

ఇలా గర్భ గుడి పై కప్పు నుంచి జారుతున్న చుక్కలు వాన చినుకుల ఆకారంలో ఉండడం గొప్ప వింత. ఈ చుక్కల సైజును బట్టి ఆ ఏడాది రుతుపవనాలు బలంగా ఉండి ఎక్కువగా వర్షాలు కురుస్తాయో లేక బలహీనంగా ఉండి తక్కువ వర్షాలు కురవనున్నాయో అంచనా వేస్తారు.

మన దేశంలో ఎన్నో పురాతన దేవాలయాలు ఉన్నాయి. ఒక్కో పురాతన ఆలయానికి ఒక్కో చరిత్ర ఉంటుంది. ఇక వాటి శిల్ప కళ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు..అద్భుతం. వందల, వేల ఏళ్ల కిందటి ఇంజినీరింగ్ వ్యవస్థ ఇప్పటికీ అర్థం కాదు. చాలా ఆలయాలు మిస్టరీగానే ఉన్నాయి. సైంటిస్టులను సైతం ఆశ్చర్యపరిచే అనేక ఆలయాలు భారత్‌లో ఉన్నాయి. ఇలాంటి వాటిలో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ నగరానికి దగ్గరలో ఉన్న బెహతా గ్రామంలోని ఆలయం కూడా ఉంది.ఈ ఆలయం వర్షం వస్తుందని ముందే చెబుతుంది.

రుతుపవనాల రాకను ముందుగానే అంచనా వేస్తుంది. పురాతన కాలం నుండి ఈ ఆలయంలో జగన్నాథుడిని పూజిస్తున్నారు. అందుకే దీనిని జగన్నాథ ఆలయం లేదా మాన్‌సూన్ టెంపుల్ అంటారు. స్థానికులు మాత్రం ఈ ఆలయం దాదాపు 4000 సంవత్సరాల పురాతనమైనదని చెబుతున్నారు. కానీ దీనికి సరైన ఆధారాలు లేవు.

ఈ ఆలయం ముందు నుండి చూస్తే పూర్తి గోపురంలా కనిపిస్తుంది. వర్షాల రాకను ముందే తెలియజేస్తుంది. గోపురంలోని రాయి తడిసిపోయి.. ఆలయంలో నీరు పడటం మొదలైతే రుతుపవనాలు వస్తున్నాయని అర్థం. చుక్కలు తక్కువగా పడితే అది సాధారణ వర్షానికి సంకేతం అని భావిస్తారు. మరిన్ని చుక్కలు పడటం ప్రారంభిస్తే మంచి వర్షం పడుతుందని అంచనా. ఈ ఆలయం చెప్పే రుతుపవనాల అంచనా బట్టి స్థానిక రైతులు విత్తనాలు వేస్తారు.

ఈ నీటి చుక్కల పరిమాణం చాలా సంవత్సరాలుగా రుతుపవనాలు బాగుంటాయా లేదా బలహీనంగా ఉంటాయా అని చెబుతోందని ఆలయ పూజారి చెప్పారు. ఈసారి పైకప్పు నుంచి మంచి మొత్తంలో చుక్కలు పడ్డాయి. రుతుపవనాలు ముందుగానే వచ్చాయి. వర్షపాతం చాలా బాగుంటుందని చెబుతున్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. వర్షం మొదలైన వెంటనే ఈ ఆలయంలో పైకప్పు లోపలి భాగం ఎండిపోతుంది. ఇక్కడ పురావస్తు శాస్త్రవేత్తలు సైతం ఎన్నోసార్లు వచ్చి పరిశోధనలు చేశారు. కానీ ఈ మిస్టరీని తెలుసుకోలేకపోయారని స్థానికులు చెబుతున్నారు. గుడి నిర్మాణం గురించి కూడా సరైన సమాచారం లేదు.

## అక్రమ మైనింగ్ కేసులో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి 14 రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు జిల్లాలో ఖనిజ సంపదను వెలికితీసి, అక్రమంగా రవాణా చేశారన్న ఆరోపణల నేపథ్యంలో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం రుస్తుం మైన్స్‌లో అక్రమంగా కార్ట్ ఖనిజం కొల్లగొట్టిన ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆదివారం సాయంత్రం బెంగళూరులో కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు సోమవారం ఉదయం నెల్లూరు తీసుకువచ్చారు. తెల్లవారుజామున వెంకటాచలం పీహెచ్‌సీకి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం నెల్లూరు పోలీసు శిక్షణ కేంద్రానికి తరలించారు. అనంతరం వెంకటగిరి కోర్టులో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని హాజరుపరిచారు. ఇరువాదనలు విన్న వెంకటగిరి కోర్టు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి 14 రోజులు రిమాండ్ విధించింది. జూన్ 9 వరకు రిమాండ్ విధించింది.

### 55 రోజులుగా అజ్ఞాతంలో కాకాణి

నెల్లూరు జిల్లాలో అక్రమంగా ఖనిజ సంపదను వెలికితీసి, అక్రమంగా రవాణా చేశారన్న ఆరోపణల నేపథ్యంలో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే న్యాయస్థానాల్లో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ముందస్తు బెయిల్ రాలేదు. అదే సమయంలో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అన్ని ఎయిర్ పోర్టులు...సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. అక్రమ మైనింగ్ కేసులో ఏ-4గా ఉన్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఇప్పటికే మూడుసార్లు పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పోలీసులు నోటీసులపై స్పందించలేదు. మూడుసార్లు కూడా విచారణకు గైర్హాజరయ్యారు. మరోవైపు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అనంతరం 55 రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్నారు. అయితే ఆదివారం సాయంత్రం బెంగళూరులోని ఓ రిసార్ట్‌లో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అరెస్ట్ చేశారు.

### ఏ-4గా మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

ఇకపోతే శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామ సమీపంలో రుస్తుం మైన్స్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో క్వార్ట్జ అక్రమ రవాణా జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. రుస్తుం మైన్స్‌ను గతంలో ఒకరికి లీజుకు ఇవ్వగా... ఆ లీజు గడువు ముగిసిపోవడంతో సర్వేపల్లికి చెందిన వైసీపీ నాయకులు ఇక్కడ పెద్దఎత్తున అక్రమ మైనింగ్ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీని వెనక అప్పటి మంత్రి కాకాణి హస్తం ఉందని ప్రచారం కూడా సాగింది. రుస్తుం మైన్స్ నుంచి క్వార్ట్జ అక్రమ రవాణా, నిబంధనలు ఉల్లంఘించి పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. అయితే తాజాగా ఈ కేసులో కాకాణి గోవర్దన్ రెడ్డిని ఏ4గా చేర్చడంతో పాటు మరో ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.

పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్‌లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధాన మంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను... భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు... మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధృవీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టాం

మొదటిపేజీ తరువాయి



దాహోద్ పర్యటనలో భాగంగా, వెరావల్-అహ్మదాబాద్ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు, వల్సాద్-దాహోద్ మధ్య మరో ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రధాని మోదీ పచ్చజెండా ఊపారు. దీంతో పాటు, ఇక్కడే నెలకొల్పిన ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభించారు.మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేసిన ప్రధాని, "ఎన్నికల సమయంలో పునాది వేశారు కానీ నిర్మాణాలు చేపట్టరని అప్పట్లో కొందరు విమర్శించారు.

కానీ ఈ రోజు ఇక్కడ తయారైన ఎలక్ట్రిక్ లోకోమోటివ్ మన కళ్లముందు కనిపిస్తోంది" అని అన్నారు. దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

### తయారీ హబ్‌గా భారత్

"ఈ 11 ఏళ్లలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని ఓ పెద్ద తయారీ కేంద్రంగా మారుస్తున్నాం. ఇప్పుడు కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలను కూడా ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం" అని ప్రధాని మోదీ వివరించారు.

### నాటి జ్ఞాపకాలు, నేటి ప్రగతి

2014లో ఇదే రోజు తాను తొలిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్ర మోదీ గుర్తుచేసుకున్నారు.

తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, ఆ తర్వాత కోట్లాది మంది భారతీయుల ఆశీస్సులు లభించాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆయనను ఘనంగా సత్కరించారు.

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు

దిల్లీ:దేశంలో కరోనా వైరస్ చాపకింద నీరులా వ్యాపిస్తోంది. హాంకాంగ్, సింగపూర్ తర్వాత భారత్‌లోనూ కోవిడ్ సోకిన వారిన సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో వైరస్ సోకిన వారి సంఖ్య 1009కు చేరుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. కొత్తగా 752 కేసులు నమోదైనట్లు వెల్లడించింది. అలాగే, ప్రస్తుతం అత్యధికంగా కరోనా కేసులు ఉన్న రాష్ట్రాల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది. కేరళలో యాక్టివ్ కేసుల సంఖ్య 430కి పెరిగాయి. గత 24 గంటల్లో కేరళలో 335 కొత్త కేసులు నమోదు కావడం ఆందోళన కలిగించే అంశం. దిల్లీలోనూ కరోనా వేగంగా వ్యాప్తి చెందుతోంది. దేశ రాజధానిలో క్రియాశీల కేసులు ప్రస్తుతం 104 ఉన్నాయి. ఒకే వారంలో దిల్లీలో 99 మందికి కరోనా సోకినట్లు అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో 153 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదు కాగా, సోమవారం నాటికి 209కు యాక్టివ్ కరోనా కేసులు చేరుకున్నాయి. అలాగే, గుజరాత్ 83, కర్ణాటక 47, ఉత్తరప్రదేశ్ 15, బంగాల్ 12 నమోదయ్యాయి. అంతకుముందు థానెలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ కల్వా ఆస్పత్రిలో కరోనాతో చికిత్స పొందుతున్న 21 ఏళ్ల యువకుడు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.కొత్తగా కరోనా సోకిన వారిని విశ్లేషించగా రెండు కొత్త వేరియంట్లు NB.1.8.1, LF.7ను గుర్తించారు. ఈ రెండు కొత్త వేరియంట్లపై ప్రపంచ ఆరోగ్య సంస్థపై కూడా స్పందించింది. ఈ రెండు కొత్త వేరియంట్లు తమ పరిశీలనలో ఉన్నట్లు పేర్కొంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది.కరోనా కేసుల పెరుగుదలతో దేశంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ రేటు తక్కువగా ఉందని, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటోందని చెప్పింది. వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలోనే శనివారం కొవిడ్ పరిస్థితులపై కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పలు రాష్ట్రాలతో సమీక్ష నిర్వహించారు. ఇందులో కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక ఉన్నట్లు అధికరా వర్గాలు చెప్పాయి.

## అరెస్టులే.. అరెస్టులు..

మొదటిపేజీ తరువాయి

వేసుకున్న దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందంటే ఎంత దిక్కుమాలిన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు బ్రతుకుతున్నారో ఊహిస్తేనే ఇదేనా మన ప్రజాస్వామ్యం అన్న అనుమానాలు కలుగుతున్నాయి. రాష్ట్ర విభజన తరువాత ఈ రాష్ట్రానికి రాజధాని ఏది అన్న చిరునామా కూడా లేదని ఆలోచన చేయక పోయిన ఒకరు అమరావతి ముద్దు అంటే ఒకరు వద్దు అన్నారు.ఒకరు మద్యం వద్దు అంటే ఇంకొకరు మద్యం ముద్దు అన్నారు.ఇలా ఒక ప్రభుత్వం చేసిన పథకాలుతరువాత ప్రభుత్వం కోన సాగింపు చేస్తూ సవరణలు చేయటం ప్రజాస్వామ్యములో పరిపాటిగా వస్తుంది.కానీ రాష్ట్ర విభజన తరువాత వ్యక్తిగత దూషణలు, వ్యక్తి పూజా, తమ హావభావాల కోసం పగ ప్రతీకారం కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయనే సంకేతాలు ఇవ్వడంతోనే నేడు ఈ రాష్ట్రం ఇలా తగలబడి పోతుందని చెప్పక తప్పడం లేదు. ఒక పార్టీ అధికారం లో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలలో విధాన పరమైన మార్పులు ఉంటే సవరించి ప్రజలకు మేలు చేకూరే కార్యక్రమాలు చేసి ప్రజాప్రయోజనాలు కాపాడాల్సిన నేతలు ప్రజల ఆశలు ,పార్టీ పై పెట్టుకున్న నమ్మకాన్ని నమ్మి అప్పగించిన అధికారాన్ని తమ ఆధిపత్యం కోసం ఉపయోగించుకుని అది జరిగింది ఇది జరిగిందని అరెస్ట్ ల పర్వం మొదలుపెట్టారు.అధియును కాక ఐదు కోట్ల ప్రజల అసలకు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణకు అడుగులు వేయాల్సిన అసెంబ్లీని సైతం అబద్ధాల అడ్డగోలు మాటలకు నిలయంగా మార్చిన ఘనత ఈ నవ్యాంధ్రప్రదేశ్ నేతలకే దక్కిందని చెప్పాలి. ఇలాంటి పరిస్థితుల్లో నవ్యాంధ్ర రాజకీయాలు నేటి ప్రజానీకానికి కొంత అసహ్యం పుట్టించే లా ఉన్నాయనే అపవాదు మూటగట్టుకోక తప్పడం లేదు.

## గోదావరిలో ఎనిమిది మంది గల్లంతు... చంద్రబాబు, పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి



ప్రజాభూమిప్రతినిధి,కోనసీమ జిల్లా,ముమ్మిడివరం కోనసీమ జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరి నదిలో స్నానానికి దిగిన ఎనిమిది మంది యువకులు గల్లంతయ్యారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే, కె.గంగవరం మండలం శురుల్లంక గ్రామంలో జరిగిన ఒక శుభకార్యానికి పలువురు యువకులు హాజరయ్యారు. వీరిలో 11 మంది సరదాగా స్నానం చేసేందుకు సమీపంలోని కమినిలంక వద్ద గోదావరి నదిలోకి దిగారు. అయితే, వారు దిగిన ప్రాంతంలో నది లోతు ఎక్కువగా ఉండటంతో అదుపుతప్పి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు.

వారిలో ముగ్గురు అతి కష్టం మీద సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా, మిగిలిన ఎనిమిది మంది ఆచూకీ తెలియలేదు.గల్లంతైన యువకులను కాకినాడ, రామచంద్రపురం, మండపేట ప్రాంతాలకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానిక అధికారులు, గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గజ ఈతగాళ్ల సాయంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు.

### సీఎం, డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి

ఈ దురదృష్టకర ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఆయన కోనసీమ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గల్లంతైన యువకులను రక్షించేందుకు తక్షణమే అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గాలింపు చర్యల పురోగతిని కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.

అలాగే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కూడా కోనసీమ జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీని వీలైనంత త్వరగా కనుగొనేందుకు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గల్లంతైన యువకుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. రాత్రి సమయం కావడంతో గాలింపు చర్యలకు కొంత ఆటంకం ఏర్పడినప్పటికీ, అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రజాభూమి



## మహాత్ముని ఆశయాల కీర్తి శిఖరం గాంధీ కొండపై యోగాంధ్ర

**- జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆరోగ్యవంతమైన శరీరం, ఆరోగ్యవంతమైన మనస్సు కలిగి ఉండాలని చెబుతూ.. దేహాన్ని దేవాలయంగా భావించి జీవితాంతం ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిచ్చిన మహాత్ముని ఆశయాల కీర్తి శిఖరమైన గాంధీ కొండపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించినందుకు చాలా ఆనందంగా ఉందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా సోమవారం విజయవాడలోని గాంధీ హిల్‌పై గాంధీ హిల్ ఫౌండేషన్, జిల్లా యంత్రాంగం, ఏపీ టూరిజం డిపార్టుమెంటు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా ప్రజలకు యోగాతో కలిగే ప్రయోజనాలను వివరించి జీవితాంతం ఆచరించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా తొలుత గాంధీ హిల్‌పై నిర్వహించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా భవానీ ద్వీపం, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, కొండపల్లి ఖిల్లా తదితర ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగాచరణను నిత్యజీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకుంటూ ఆరోగ్య భారత్ సాకారానికి కృషిచేయడం ద్వారా మహాత్మునికి నిజమైన నివాళులు అర్పిద్దామన్నారు.

కార్యక్రమంలో భాగంగా గాంధీజీ తాత్వికత, యోగా, సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే ప్రత్యేక ప్లానిటోరియం షో ప్రదర్శించారు. కార్యక్రమంలో గాంధీ హిల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. గాంధీ పీసీ కాజా, కార్యదర్శి వై.రామచంద్రరావు, సభ్యులు శివశంకర్ కస్తూరి, రావి శారద పాల్గొనగా బీహార్ యోగా విశ్వవిద్యాలయ స్వామి భక్తి చైతన్య, ఏపీ టూరిజం ప్రతినిధులు శిల్ప, ప్రసన్నలక్ష్మి, కృష్ణచైతన్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి పండగలా ఎన్టీఆర్ ఆత్మ గౌరవ దినోత్సవం జరుపుకోవాలి.

**ప్రభుత్వం వెంటనే దీనిపై జీవో విడుదల చేయాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ విజ్ఞప్తి**



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని తెలుగు వారి ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రకటించాలని, ప్రభుత్వమే నిర్వహించే విధంగా జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు వారందరి ఆరాధ్య దైవమైన ఎన్టీఆర్ ను ప్రజలు తిరుపతి వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని తర్వాత చెన్నై వెళ్లి ఎన్టీఆర్ ని కలిసి వచ్చేవారు. ఆయన్ని ఒక భగవంతుడిలా కొలిచేవారు. ఆ స్థాయి భారతదేశంలో ఎవరికీ లేదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, సిఎం చంద్రబాబునాయుడుని నేనెప్పుడూ ఏదీ కావాలని అడగలేదు, పదవులు ఆశించలేదు. రాష్ట్రపరంగా పండగలా ఎన్టీఆర్ జయంతిని జరుపుకోవాలని తెలుగు ప్రజల ఆకాంక్ష. దానికోసమే నేను చంద్రబాబు నాయుడు గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతకుమించి ఇందులో ఏ స్వార్ధము లేదు. ఎన్టీఆర్ వర్ధంతి జనవరి 18, నా జననం కూడా జనవరి 18. అందుకే ఆయన మీద నాకు అత్యంత ప్రేమ అభిమానాలు ఉన్నాయి. తెలుగు ప్రజలు గుండెల్లో ఉన్న ఎన్టీఆర్ జయంతిని ఆత్మగౌరవ దినోత్సవంగా జరిపితే తెలుగుజాతి గౌరవం మరింత పెరుగుతుంది. కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి కూడా దీని పై సానుకూలంగా స్పందించి ఎన్టీఆర్ జయంతిని ఆత్మగౌరవ దినోత్సవంగా జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఎంతో మంది తెలుగువారి గుండెల్లో ఆయన ఉన్నారు. కానీ బయటికి చెప్పలేకపోతున్నారు. 27 తేదీలోగా జీవో ప్రకటించి ఎన్టీఆర్ జయంతిని పండగలా జరుపుకునే విధంగా జీవో విడుదల చేస్తే మహానాడు కూడా పండగ వాతావరణంలో జరుగుతుంది. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ట మరింత పెరుగుతుందని తెలియజేస్తున్నాను.

## మహానాడు కి బయలుదేరిన ఉత్తర నియోజకవర్గం టిడిపి శ్రేణులు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రేపు కడపలో జరగబోయే మహానాడుకి ఉత్తర నియోజకవర్గం నుండి ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో ఎంపీ భరత్ కార్యాలయం నుండి సోమవారం బయలుదేరిన బస్సులుకి విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్ తెలుగుదేశం జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించిన మహానాడు నేటికీ కూడా జరగటం ఆనందదాయకమని పేర్కొన్నారు. నాడు ఎన్టీ రామారావు ప్రారంభించిన మహానాడుని ఆదర్శంగా తీసుకుని నేడు చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు.

## జర్నలిస్టు పిల్లలకి అవార్డులు



పజాభూమి విశాఖ ప్రతినిధి

వీఎమ్మార్డియే చిల్డ్రన్ థియేటర్లో ఆదివారం జర్నలిస్టుల పిల్లలకు వైజాగ్ మీడియా అవార్డ్స్ పేరిట ప్రోగ్రాం చీఫ్ కో–ఆర్డినేటర్ ఆర్.నాగరాజ్ పట్నాయక్, అవార్డ్స్ కమిటీ ఛైర్మన్ గంట్ల శ్రీనుబాబు నేతృత్వాన ప్రతిభా పురస్కార్–2025ను ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా హరగోపాల్ స్కూల్ లో 9వ తరగతి లో స్కూల్ 2వ టాప్పర్ గా నిలిచిన, రైల్వే న్యూ కాలనీ లో ప్రతిభ కనబరిచిన మా అమ్మాయిపిల్లా అక్షయ ఏయూ రిజిస్ట్రార్ ఎన్. ధనుంజయరావు ఇతర ప్రముఖులచే ప్రతిభా పురస్కార్ అందుకున్నాడని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

## ముగిసిన పది సప్లమెంటరీ పరీక్షలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదోవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు సోమవారంతో ముగిసాయి. మండలంలోని విఆర్ పురం జెడ్పీ హైస్కూల్, సోములగూడెం, సున్నవారి గూడెం, కేజీబీవీ రేఖపల్లి పాఠశాలలో చదివి టెన్త్ ఫెయిల్ అయిన నాలుగు స్కూల్స్కు సంబంధించిన విద్యార్థులకు ఈ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయి. మే 19 నుండి 26 వరకు జరిగిన పరీక్షల్లో తెలుగు 22 మంది, హిందీ 22 మంది, ఇంగ్లీష్ 22 మంది, మాథ్స్ 126 మంది, సైన్స్ 123 మంది, సోషల్ 71 విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాసినట్లు ఎంఈఓ 2 చిచ్చుడి బాబురావు తెలిపారు

## తనువు మనసును ఏకం చేసి..సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసి..

**- యోగాచరణతో దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ సొంతం**

**- ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు**

**- కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్**

**- కార్యక్రమంలో భాగస్వాములైన అమరావతి యోగా అసోసియేషన్, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారీలు**







ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు.

సోమవారం విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డులో ఆయుష్ శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో థీమ్ యోగా కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు, నగర ప్రజలు పాల్గొని డా. రత్న ప్రియదర్శిని మార్గనిర్దేశనంతో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ మే 21న ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు వివరించారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం కల్పించాలనే యోగాంధ్రను నిర్వహిస్తున్నామని, గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందని.. రాష్ట్రస్థాయి విజేతలు జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో గౌరవ ప్రధానితో ఇంటరాక్ట్ కానున్నారని స్పెషల్ సీఎస్ కృష్ణబాబు తెలిపారు.

### ప్రత్యేక ట్రైనర్లతో జిల్లాలో కార్యక్రమాలు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయానికి ఏడుగురు చొప్పున దాదాపు దాదాపు అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడలో బీఆర్టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా గుర్తించి, ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే, యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ తదితరాల్లో ఎంట్రీలు జరుగుతాయన్నారు. ఇందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నట్లు ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన చేయించడం జరుగుతోందన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాసనాలు నేర్పిస్తున్నామన్నారు. యోగాను ప్రతి వర్గానికి చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని.. అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దామని దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆర్టిస్టిక్ యోగాలో శిక్షణ ఇస్తూ, యోగాకు గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తున్న ట్రైనర్ బి.శిరీష విద్యార్థుల కళాత్మక యోగా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డా. రామత్లేహి,మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. రమేష్ కొల్లేటి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అమరావతి యోగా అసోసియేషన్, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారీలు భాగస్వాములయ్యారు.

## పి ఎమ్ డి ఎస్ విధానం పై రైతులతో కలెక్టర్ ముఖాముఖి

**భూసారం పెంపు, మేలైన పశుగ్రాసం సాగు విస్తీర్ణం పెంచడం పై దృష్టి సారించాలి**

**జిల్లా వ్యాప్తంగా 47 వేల పిడిఎమ్ఎస్ కిట్స్ పంపిణి కి ఏర్పాట్లు**

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం / నల్లజర్ల/ కొవ్వూరు.

వర్షాకాలం ముందు పొడి విత్తడం యొక్క ముఖ్య అంశాలు సహజ తేమ వనరులపై ఆధారపడి , సాంప్రదాయ వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచడం ద్వారా మేలైన పశుగ్రాసం అందుబాటులోకి తీసుకుని రావాలని, భూసారం పెంపు పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం కొవ్వూరు, నల్లజర్ల మండలాల్లో రెవెన్యూ, వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం తో కలెక్టర్ పర్యటించారు. కొవ్వూరు మండలం కాపవరం, ఐ పంగిడి గ్రామాల్లో, నల్లజర్ల మండలం నల్లజర్ల గ్రామంలో కలెక్టర్ పి ప్రశాంతి పర్యటన చేపట్టి అక్కడి రైతులతో ముఖాముఖి సంభాషించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వ్యవసాయం లో నేలకు సేంద్రియ పదార్థాన్ని పెంపొందించు నిమిత్తమై వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు జిల్లా వ్యాప్తంగా 47,600 పీఎండీఎస్ కిట్స్ అందజేయుచున్నట్లు తెలియ చేశారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పర్యటన లో కాపవరం , ఐ. పంగిడి, నల్లజర్ల లో ని పలు పంట పొలాలను పరిశీలించి , పీఎండీఎస్ వినియోగాన్ని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకోవడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలో సుమారు 43,338 మంది రైతులకి 47, 600 కిట్స్ లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తద్వారా రసాయనిక ఎరువుల వినియోగాన్ని క్రమబద్ధీకరణ చేయుటకు ఈ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేయుటలో ఇది ప్రాథమిక పాత్ర పోషిస్తుందనీ కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు తప్పనిసరిగా ఇటువంటి నూతన ఆవిష్కరణలు, పద్ధతులు పాటించి సస్యరక్షణ చర్యల ద్వారా అధిక పురుగు మందులు వాడకం నివారించడం ద్వారా మానవాళికి కలిగే అనర్థాలను తగ్గించి కలుషితం లేని పంటను పండించ వలసిందిగా కోరారు.ఈ పర్యటన లో కలెక్టర్ వెంట ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర కారాగారంలో మంగళవారం ఉదయం రాష్ట్రస్థాయి యోగ కార్యక్రమం...

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో మంగళవారం రాష్ట్రస్థాయి యోగా సాధన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

జైళ్ల శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో 1300 మంది ఆశ్రమ వాసులు, గార్డింగ్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది సహా సుమారు , ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి 1500 మంది యోగ సాధన చేయనున్నట్లు తెలియజేశారు. మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి 8 గంటల మధ్య ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ యోగా సాధన కార్యక్రమంలో జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి శాసనసభ్యులు ఎన్. రామకృష్ణారెడ్డి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, జేసి చిన్న రాముడు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు , తదితరులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమం తో పాటు జిల్లాలో నాలుగు ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వానికి యోగ ఎంతో దోహదం చేస్తుందని, కనుక ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలని కలెక్టర్ సూచించారు. యోగా కేవలం ఒక వ్యాయామ అంశంగా మాత్రమే చూడరాదనీ, సంపూర్ణ ఆరోగ్య ప్రయోజనం కలిగించే , మానసిక ప్రశాంతత కలిగించే అవకాశం ఉన్న గొప్ప సాధన అనే విషయాన్ని మరువరాదనీ పేర్కొన్నారు. ఎన్నో రకములైన శారీరక, మానసిక రుగ్మతలకి, మానసిక ప్రశాంతత పై ప్రభావితం కలిగి ఉండే సాధన ప్రక్రియ యోగాభ్యాసం వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

**నిర్ణీత కాల వ్యవధిలో అర్జీలు పరిష్కరించాలి మంత్రి కందుల దుర్గేష్**

**పెరవలిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి దుర్గేష్**

**స్వయంగా అర్జీదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్**

**పీజీఆర్ఎస్ పనితీరుపై, సమస్యల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేసిన అర్జీదారులు**

**అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పనిచేయాలని మంత్రి దుర్గేష్ సూచన**



ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు/ పెరవలి:

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దని , నిర్ణీత కాల వ్యవధిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు సూచించారు. సోమవారం పెరవలి తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్)ను మంత్రి దుర్గేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. పీజీఆర్ఎస్ కు హాజరైన అధికారుల వివరాలు, అర్జీదారుల దరఖాస్తులను పరిశీలించారు. పీజీఆర్ఎస్ కు హాజరుకాని అధికారులు సంజాయిషీ తెలపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్వయంగా అర్జీదారులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్ పనితీరుపై, సమస్యల పరిష్కారంపై అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పీజీఆర్ఎస్ కు వచ్చిన ప్రతి అర్జీని పూర్తిస్థాయిలో పరిశీలించి అర్జీదారునికి త్వరితగతిన న్యాయం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దని, ప్రతి సమస్యకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పనిచేయాలని ఈ సంద్భంగా మంత్రి దుర్గేష్ సూచించారు. పిజిఆర్ఎస్ నిర్వహణ తీరు పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించాలని, దీనికి క్షేత్ర స్థాయి అధికారులు నిరంతర సమన్వయం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# కామవరపుకోటలో రెండుగా చీలిన టీడీపీ...!

## పాత టిడిపి కొత్త టిడిపిగా విడిపోయాయి

ప్రజా భూమి, కామవరపుకోట



మండల కేంద్రమైన కామవరపుకోట గ్రామ టీడీపీ కమిటీ కోసం పార్టీ రెండుగా చీలిపోయింది. రెండు రోజుల క్రితం పాతూరులో ఓ వర్గం నాయకులు సమావేశమై పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వజీర్‌ఖాన్‌ను ఎన్నుకున్నట్టు ప్రకటించారు. మరో వర్గం కోనేరు సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో మరో వర్గం నేతలు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సమావేశమైన మరో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తమ వర్గం నుంచి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చింతపల్లి రత్నసురేష్ ( నాగు ), ప్రధాన కార్యదర్శిగా బిరుదుగడ్డ రాజేష్, ఉపాధ్యక్షుడుగా సయ్యద్ చాన్ బాషాను ఎన్నుకున్నట్టు తెలిపారు. కోనేరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పార్టీ నాయకులతో సంబంధం లేకుండా కాగితాల మీద పేర్లు రాసి అదే కమిటీ అనుకుంటే సరిపోదని. అందరికి అమోదమైన కొత్త కమిటీని ఎంపిక చేసుకున్నామని తెలిపారు. ఈ జాబితాను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌కు పంపుతామని ఆయన అన్నారు. ఈ సమావేశం కూడా ఎమ్మెల్యే సూచన మేరకే నిర్వహిస్తున్నామన్నారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ పార్టీ అసలు నాయకులకు సమాచారం లేకుండా ఓ మీటింగ్ పెట్టేసి కమిటీ వేసి,అదే గ్రామ కమిటీ అంటే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. గతంలో అనేక పర్యాయాలు అందరం కూర్చుని ఏకతాటి పైన క్రెమ్మిటి నిమిత్తం అని చెప్పినప్పటికీ మూర?ంగా ప్రకటన చేశారని అన్నారు. వర్గాలు కాకుండా గ్రామస్థాయి నుండి పార్టీ అభిమానులు పుట్టుక రావాలని ఆయన అన్నారు. సమావేశంలో కోనేరు వెంకట సుబ్బారావు, ఘంటా సుధీర్‌బాబు, కొయ్యగూర వెంకటేష్, నూతి రాటాలు, నన్నా హరిశ్చంద్ర, నెక్కలపు సూర్యనారాయణ, రంజాన్ భాష, డాన్ దివాకర్ బొబ్బిలితో పాటు మహిళా కార్యకర్తలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమితులైన ఆలపాటి సురేష్ ను అభినందించిన మంత్రి కొలుసు పార్థసారథి..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమితులైన ఆలపాటి సురేష్ ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఆలపాటి సురేష్ నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. సుదీర్ఘకాలంగా ఆయన జర్నలిజంలో కొనసాగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వం ద్వారా పరిష్కారం అయ్యేలా చేశారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# ఉపాధి కార్మికులకు 600 రూపాయలు కూలి ఇవ్వాలి : రాష్ట్ర అధ్యక్షురాలు నాగమణి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఉపాధి కూలీలకు 600 రోజువారి వేతనం రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ సంఘం అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. వంక వారి గూడెం పంచాయతీలోని దాట్లవారిగూడెం చెరువులోని ఉపాధి కూలీలతో మాట్లాడిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నాగరాణి చేసిన పనులకు కూలి వెంటనే చెల్లించాలని, రోజు కూలి 600 రూపాయలు 200 రోజులు పని కల్పించాలని, సీనియర్ మేట్లకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో ఇల్లు భూములు సమస్తము వదులుకొని వచ్చిన గిరిజన పేదలకు నేడు ఉపాధి కరువై చేసిన పనులకు రావలసిన వేతనాలు రాక పచ్చులు గడపాల్సిన పరిస్థితి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిరి బత్తుల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కారం నాగదుర్గ కూలీలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తాం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



స్థానిక ఆదివాసీలను కాదని 2025 మెగా డి ఎస్ సి ని నిర్వహిస్తే గ్రామాల్లో అడు కుంటాం అని రాయిగూడెం గ్రామస్తులు హెచ్చరించారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగుల నియామక చట్టం చెయ్యాలని ,2025 మెగా డి ఎస్ సి లో షెడ్యూల్ ప్రాంతానికి మినహాయించి ప్రత్యేక డి ఎస్ సి ప్రకటించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఎ సి పిలుపు మేరకు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు మద్దతుగా రాయిగూడెం గ్రామస్తులు సోమవారం రిలే దీక్షలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దకాపు రవ్వ నాగు మాట్లాడుతూ 2025 డీఎస్సీ లో స్థానిక ఆదివాసీ అభ్యర్థులను కాదని స్థానికేతర అభ్యర్థులను చట్టానికి విరుద్దంగా నియమిస్తే గ్రామ గ్రామన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అడ్డుకుంటామని హెచ్చరించారు.ఆదివాసీల గోడును ప్రభుత్వాలు పెడ చెవిన పెడితే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని, జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవ్వ చంద్రకళ (సర్పంచ్)నక్క రవితేజ ((ఉప సర్పంచ్ )కుంజా గంగరాజు,పోడియం కొవ్వాడయ్య,తెల్లం సూరమ్మ, తెల్లం ప్రియాంక, పైద ముత్యాలరావు, కుంజా వెంకటేశ్వరరావు,పోడియం వెంకన్న బాబు, పోడియం రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు..

# బెల్ట్ షాపులు నాటు సారా పై ఉక్కు పాదం మోపుతాము. చింతలపూడి సిఐ పి అశోక్

ప్రజాభూమి, కామవరపుకోట

చింతలపూడి నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో, మండలాలలో బెల్ట్ షాపులు సారా తయారైపోయిన ఉక్కు పాదం మోపుతామని చింతలపూడి సిఐ పి అశోక్ అన్నారు. కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లి గ్రామము నకు చెందిన చింతా సత్యనారాయణ బెల్ట్ షాపు నిర్వహించు చున్నాడని , తనిఖీలు చేయగ అతని వద్ద నుండి (10) మద్యం బాటిల్స్ (డ్యూటీ పెయిడ్ లిక్కర్ ) ను స్వాధీన పరచుకొని, అతని పై కేసు నమోదుఅని చెప్పారు పాత నాటు సారాయి కేసులో చింతలపూడి మండలం తలార్లపల్లి నకు చెందిన , దేశావతు శ్రావణి ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి మరియు లింగపాలెం మండలం సింగగూడెం , సుందరరావు పేట గ్రామాల నుండి చిట్టిబొమ్మ రామచంద్రరావు , కటారి యశోదా లను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లింగపాలెం తహసిల్దార్ వారి ముందు 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారము సత్ప్రవర్తన తో మెలుగుతానని బైండ్ ఓవర్ బాండ్ నకు హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది. అలాగే ఈ రోజు చింతలపూడి మండలం నామవరం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్, సెక్రటరీ,వీరో ,గ్రామ పంచాయతీ మెంబర్, గ్రామ పెద్దలు, గ్రామ మహిళ పోలీసు అందరి సమక్షం లో నామవరం గ్రాము లో నాటు సారాయి రహిత గ్రామము గా తీర్మానించడమైనది.ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# మెట్ట ప్రాంతంలో ఎన్నారైలు దృష్టి పెట్టండి :ప్రాంతీయ అభిమానాన్ని చాటి చెప్పండి

**తడికలపూడిలో ఎన్ ఆర్ ఐ ఆధ్వర్యంలో నూతన కోర్సులు ప్రారంభం**

**చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్**

ప్రజాభూమి, కామవరపుకోట



మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నారైలు దృష్టి పెట్టాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ అభిమానాన్ని చాటి చెప్పేందుకు ఎన్నారైలు చక్కటి అవకాశం ఉందనిఆయన అన్నారు.ఏలూరు జిల్లా కామవం పుకోట మండలం తడికలపూడి గ్రామంలో కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్స్ స్కూల్ ను ప్రారంభించిన చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ కూరపాటి సుధాకర్ యూఎస్ఏ వారు నిర్మించిన కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్స్ స్కూల్ గ్రామీణ ప్రాంతంలో నీ విద్యార్థిని విద్యార్థులకు ప్రామాణికమైన సమగ్రమైన నైతికతతో కూడిన ఆధునిక విద్యను అందించే సమున్నత లక్ష్యంతో ఏర్పాటైన విద్యాసంస్థ కే ఆర్ఆర్ బ్రైట్ మైండ్ స్కూల్అని ఆయనఅన్నారు.కామవరపుకోట మండలం లో ఇలాంటి అన్ని సదుపాయాలు ఉన్న స్కూలు ఉండటం ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు ఎంతో అదృష్టం అని అన్నారు. ఈ స్కూల్ యాజ మాన్యం ఒక ఎన్నారై అయినప్పటికీ పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఇప్పుడు విద్యారంగంలోకి అడుగుపెట్టి పేద విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈ స్కూలు ఎంతో ఆదరభి మానాలు పొందుతుందని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు. అంతేకాకుండా తక్కువ ఫీజులతో విద్యార్థి విద్యార్థులకు మంచి విద్య అందించాలని మరియు ఇక్కడ ఏర్పాటు చేసిన హాస్టల్ వసతులు కూడా అందరికీ తక్కువ ఖర్చుతో సామాన్యులకు సైతం విద్యా అందుబాటులో ఉండాలని స్కూల్ యాజమాన్యంతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడటం జరిగింది.ఈ స్కూల్లో ఏదైనా సమస్య వస్తే నేరుగా ఎమ్మెల్యే అయినా నాకు ఎలాంటి సమస్య అయినా తెలియజేయవచ్చు అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా మంచిగా చదువుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూలు యాజ మాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. డాక్టర్ గీతా కోరపాటి యు ఎస్ ఐ డాక్టర్ సుధాకర్ కోరపాటి యు ఎస్ ఐ అద్దంకి మూర్తి పాల్గొన్నారు.

# యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే ఆరోగ్యానికి బాట..

**టిటిడిసిలో రెవిన్యూ ఉద్యోగుల యోగాభ్యాసం..**

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.స్థానిక టిటిడిసిలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖల వారీ ఉద్యోగుల యోగాభ్యాస కార్యక్రమం కింద సోమవారం రెవిన్యూ ఉద్యోగుల యోగాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాను క్రమం తప్పకుండా సాధనచేయడం వల్ల హృదయ సంబంధ ఫిట్ నెస్ పెరగడం, రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఉద్యోగులు యోగాను సాధనచేస్తూ వత్తిడిని నియంత్రించుకోవచ్చన్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులకు యోగాపై అవగాహన కలిగించేందుకు జూన్ 20 వ తేదీవరకు యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు రెవిన్యూ డిపార్ట్ మెంట్, ఈనెల 28వ తేదీన డిఆర్డిఏ, 29న ఎపిఇపిడిసిఎల్, 30వ తేదీన డ్వామా, 31న ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, జూన్, 2వ తేదీన ఎక్సైజ్, 3వ తేదీన బ్యాంకింగ్, 4న ఉద్యానవన, 5న హౌసింగ్, 6న ఇరిగేషన్, 7న వైద్యఆరోగ్యశాఖ, 9వ తేదీన మెప్మా, 10న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, 11న పంచాయితీరాజ్, 12న జైళ్ళశాఖ, 13న సోషల్ వెల్ఫేర్, 14న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్, 16న్ ఐసిడిఎస్, 17న జిల్లా ప్రజా పరిషత్, 18న సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, 19న స్కిల్ డెవలప్ మెంట్, జూన్ 20వ తేదీన పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులతో యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహించబడ తాయన్నారు. అదే విధంగా జిల్లా స్పోర్ట్స్ అధికారి ఆధ్వర్యంలో, మండలస్థాయిలో తహశీల్దార్లు, యంపిడివోల ఆధ్వర్యంలో, మండల ప్రధాన కేంద్రంలో యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, ఏలూరు, పెదపాడు తహశీల్దార్లు జి.వి. శేషగిరి, కృష్ణజ్యోతి, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెం డెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**-బెల్ట్ షాప్ ల నిర్వాహకులపై 456 కేసులు నమోదు చేసి 478 మందిని అరెస్ట్ చేసాం**

**-మద్యం, నాటుసారా విషయాలపై ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి తెలియజేస్తే చర్యలు తీసుకుంటాం-ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు జిల్లాలో ఎక్కడా బెల్ట్ షాపులు లేకుండా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య చెప్పారు. ఏలూరు న్యూ అశోక్ నగర్ లోని తమ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో బెల్టు షాపుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఇంతవరకు 456 కేసులు నమోదు చేసి 478 మందిని అరెస్ట్ చేయడంతో పాటు బెల్ట్ షాపులకు మధ్యాన్ని సరఫరా చేస్తున్న కుకునూరు, ఏలూరు రూరల్, పెదవేగి మండలం, భీమడోలులలోని ఐదు వైన్ షాపులను సీజ్ చేసి, ఐదు లక్షల రూపాయలు చొప్పున అపరాదరుసుం విధించామన్నారు. జిల్లాలో మొత్తం లైసెన్స్ పొందిన 155 మద్యం షాపులు ఉన్నాయని, మద్యం షాపులలో కచ్చితంగా ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మేలా చర్యలు తీసుకుంటున్నామని, రాత్రి పది గంటల తర్వాత కొంచెం షాపులో మద్యం అమ్మకుండా విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి లో ఎంఆర్పి కన్న అదనంగా మద్యాన్ని అమ్ముతున్న కనకదుర్గ వైన్స్ పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని జిల్లాలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 70 మందిపై కేసులు నమోదు చేశామని చెప్పారు. ఏలూరు జిల్లాను మే, 31 వ తేదీ నాటికి నాటు సారా రహిత జిల్లాగా రూపొందించేందుకు తీసుకుంటున్నామని, జిల్లాలోని 140 గ్రామాలలో నాటు సారా తయారీ తయారీదారులు ఉన్నారని, ఆ గ్రామాలలో దాడులు నిర్వహించి నాటుసార తయారు కాకుండా చర్యలు తీసుకుని, వారికి నవోదయం-2 పథకం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి కార్యక్రమాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఆ గ్రామంలోని 35 కుటుంబాలకు చెందిన 138 మంది మహిళలకు ఉన్నతి, స్త్రీ నిధి పథకాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుచేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా మద్యం షాపులు, నాటు సారా విషయాలపై 14405 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చునని, వెంటనే చర్యలు తీసుకుంటామని ఆవులయ్య చెప్పారు.

# ఉపాధి హామీ పథకాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా :గ్రామాలలో ఉపాధి కార్మికులను పెంచాలి

## ఎమ్మెల్యే బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఉపాధి హామీ లోకంలో పనులను కిస్మిక తనిఖీ నిర్వహిస్తానని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు.పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని ఏడు మండలాలైన పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కొయ్యల గూడెం, టీ.నరసాపురం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు మరియు సిబ్బందితో పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బర్రింకలపాడు లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఉపాధి హామీ శ్రామికుల సంఖ్య ఏవిధంగా ఉందో తెలుసుకున్నారు, గ్రామస్థాయిలో మ్యాండేజ్ పెరిగే విధంగా సిబ్బంది విధులు నిర్వర్తించాలని కోరారు. ప్రజలు ఉపాధి హామీ పథకంలో పనులకు వచ్చే విధంగా సిబ్బంది చొరవ తీసుకోవాలని, పని దినాలు పెంచి ప్రతి శ్రామికుడికి సరైన వేతనం చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరు అవినీతికి తావు లేకుండా చూడాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఆలోచన చేస్తున్నట్లు, ఏడు మండలాల్లో ఉన్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బిఎఫ్టీలు, ఏపీవోలు ఇకనుండి అప్రమత్తంగా తమ విధులు నిర్వహించాలని కోరారు. ఏ సమయంలోనైనా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మికంగా పనుల వద్దకు వచ్చి తనిఖీలు నిర్వహిస్తామన్నారు,ఆ సమయంలో నిర్లక్ష్యం గా ఎవరు ఉన్నా వారిపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు.పోలవరం నియోజక వర్గానికి ఇంతకముందు ఎప్పుడూ లేని విధంగా ఉపాధి హామీ పథకం లో 60కోట్ల పై చిలుకు నిధులు వచ్చాయని,పోలవరం నియోజకవర్గం అంటే ముఖ్య మంత్రి చంద్రబాబుకి,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణికి ప్రత్యేక అబిమానం అన్నారు.రానున్న రోజుల్లో ఇంకెన్నో నిధులు నియోజకవర్గానికి వచ్చే అవకాశం ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.

# మున్సిపల్ కమిషనర్ కు అభినందనలు

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పక్షాన నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె రాజేశ్వర రాజు కి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ మాధవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులంతా రామచంద్రపురం పురపాలక సంఘం అభివృద్ధికి తీసుకునే నిర్ణయాలకు మీ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే రామచంద్రపురం మున్సిపాలిటీ మొదటి స్థానంలో వచ్చే విధంగా తీర్చిదిద్దడానికి తోడ్పాటు అందించాలని కోరారు. సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై విశాల హృదయంతో ఆలోచించి వారి సమస్యలను పరిష్కరించడానికి అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులతో కలసి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రామచంద్రపురం యూనిట్ అధ్యక్షులు సిహెచ్ సూర్యారావు, కార్యదర్శి కారుపర్తి శ్రీనివాస్, నాలుగవ తరగతి అసోసియేషన్ అధ్యక్షుడు పదాల ప్రసాద్, కార్యదర్శి లోకేష్, తోట%జ%కూర శ్రీనివాస్ ,నాగేశ్వరావు, త్రిమూర్తులు ,జేపీసీ నాయకులు మరియు టౌన్ జనసేన నాయకులు గొల్లపల్లి కృష్ణ, మున్సిపల్ ఆఫీస్ ఉద్యోగులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆరుగురు విద్యార్థులు సైనిక స్కూలుకి ఎంపిక..

## కరస్పాండెంట్ చిన్నారావు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఆదర్శ విద్యాలయం వారిశ్రీ లక్ష్మి నవోదయ మరియు సైనిక్ కోచింగ్ సెంటర్ ఘన విజయంసాదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దాడి రమణ మాట్లాడారు సైనిక్ స్కూల్ కోచింగ్ ప్రథమ ప్రయత్నంలోనే సైనిక్ స్కూల్లో ఎంట్రెన్స్ కొరకు8 మంది విద్యార్థులుకు కోచింగ్ ఇవ్వగా 6 మందివిద్యార్థులు విజయం సాధించారు అని ఆనందం వ్యక్తం చేశారు .సీట్లు సాధించిన విద్యార్థి, విద్యార్థుల మద్దాల రమణీ వేంకట కార్తీక దెందుకూరి కార్తీక వర్మనక్కా విష్ణు రాఘవీనీలి హేమ చందనరాపర్తి సాయిశ్రీ రితిక్‌బొడ సాత్విక్ విజయం సాధించిన విద్యార్ధిని విద్యార్థులు ను అభినందించిన ఆదర్శ విద్యాలయం కరెస్పాండెంట్ చిన్నారావు ప్రిన్సిపాల్ దాడి రమణ హెడ్మాస్టర్ దాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో నోరూరించే రుచులు.. వంటకాలు సిద్ధం చేస్తున్న భోజనాల కమిటీ

## పనులు పరిశీలించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో మే 27 నుంచి 29 వరకు మహానాడు నిర్వహణకు సిద్ధమవుతోంది. దివంగత నేత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. 2024 ఎన్నికల విజయానంతరం కడపలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సోమవారం ఆవకాయ పచ్చడి తయారుచేస్తున్నారు. అదేవిధంగా మూడు రోజులు కావాల్సిన ఆహార పదార్థాలన్నీ వేదిక వద్దకు చేరుకున్నాయి. మహానాడు భోజనాలు కమిటీ సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పనులను పర్యవేక్షించి పరిశించారు.

# కడపలో జరిగే టిడిపి మహానాడు కి ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు

## ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పెద్ద పండుగ, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన అన్న నందమూరి తారక రామారావు జయంతి రోజున తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ఈ సంవత్సరం కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ర్యాలీగా బయలుదేరిన ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ శ్రేణులు తరలి వెళ్లారు. ఏలేశ్వరం మండలం నుండి మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్ ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు భద్రవరం గ్రామం నుండి జిగితాపు సూరిబాబు సిరిపురం గ్రామం నుండి బచ్చుల నాగశివ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో పాటు కార్యకర్తలు కడప కి తరలి వెళ్లారు.

# పోలవరం నిర్వాసితులు సమస్యలపై పీవో కు వినతిపత్రం.

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



మండలంలోని వడ్డిగూడెం పంచాయతీ, వి.ఆర్.పురం గ్రామం అంబేద్కర్ కాలనీ వాసులు చింతూరు డివిజన్ ఆర్ %ಡ%ఆర్ అధికారి, ఐటిడిఎ పివో అపూర్వ భరత్ కు చింతూరు ఐటీడీఎ ఆఫీసులో సోమవారం ఆర్ %ಡ%ఆర్ పిడిఎఫ్ కమిటి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మీడియాతో మాట్లాడుతు మా అంబేద్కర్ కాలనీలో సుమారుగా 100 పిడీఎఫ్ దళిత కుటుంబాలు పోలవరం ముంపు మొదటి కాంటూర్ లో ముంపు కు గురి అవుతున్నామని, మా అంబేద్కర్ కాలనీ వారికీ కృష్ణా జిల్లా తిరువూరు పరిధిలో నిర్వాసీత కాలనీ ఒకే చోట నిర్మించి ఇవ్వాలని ఆర్ %ಡ%ఆర్ అధికారికి తెలపటం జరిగింది అన్నారు. మా పిల్లలు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని చదువుకున్న వారికీ ఉపాధి చూపించాలని, సొంతంగా ఇంటిని నిర్మించుకొనే వారికీ 6లక్షలు పైనే ఇంటి నిర్మాణ ఖర్చు ఇవ్వాలని, అపూర్వ భరత్ కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ కాలనీ వాసుల సమస్యలు సానుకూలంగా విన్న ఆర్ %ಡ%ఆర్ అధికారి మీకు న్యాయం చేస్తానని భరోసా ఇవ్వటం జరిగిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఆర్ %ಡ%అధికారి మరియు ఐటిడిఎ పి ఓ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ %ಡ%ఆర్ అధికారిని కలిసిన వారిలో అంబేద్కర్ కాలనీ పిడీఎఫ్ కమిటి సభ్యులు అల్లాడి. రాజు, యడ్ల. శ్రీరామ్ మూర్తి, బండి. శ్రీనివాస్, యడ్ల. జయరాజు, మాచర్ల. వేణు, రాము, కృష్ణ, కల్పన్, వెంకట్ మహేష్,రాణి, శ్రావణి, అరుణ, పద్మ మరియు అంబేద్కర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల ఆధార్ నమోదు కోసం అవగాహన సదస్సు

ప్రజా భూమి గండేపల్లి.



మండలంలో ఉన్న అనాథ పిల్లలు 0 నుండి 18 సంవత్సరాల వయసు గుర్తించి ఆధార్ కార్డు వచ్చేలా ఏర్పాటు చేయాలని వారికి ప్రభుత్వ పథకాలు అందేలా తగు ఏర్పాటు చేయాలని పెద్దాపురం కోర్టు మండల న్యాయ సేవ అధికారి కమిటీ చైర్మన్ జి చంద్ర మౌళేశ్వరి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన గండేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దాపురం కోర్టు మండల న్యాయ సేవ అధికారి కమిటీ చైర్మన్ మరియు ఏడవ జిల్లా కోర్టు జడ్జి జి చంద్రమౌళేశ్వరి మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ గైడెన్స్ ప్రకారం నాలుగు మండలాల్లో పెద్దాపురం జగ్గంపేట గండేపల్లి రంగంపేట లకు ఎస్సై మరియు ఎమ్మార్వో, సిడిపిఓ, ఎంఈఓ, ఎంపీడీవో మరియు న్యాయవాదులు లీగల్ వాలంటీర్లతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగు మండలాల్లో ఉన్న అనాథ పిల్లలు ను గుర్తించి ఆధార్ కార్డులు వచ్చేలా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పథకాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా నీలాద్రి రావు పేట గ్రామ శివారుణ బొమ్మలు తయారీదారులు రాజస్థాన్ నుండి 30 సంవత్సరాల క్రి తం వలస వచ్చి నివాసం ఉంటున్న పిల్లలకు ఆధార్ లేని వారికి ఆధార్ ఇవ్వడానికి వారు పేర్లను తీసుకుని ఆధార్ కార్డులో ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జి రాజా మనోహర్, సిడిపిఓ ఎం పూర్ణిమ, ఎంఈఓ నాయక్, డాక్టర్ నరేష్ , న్యాయవాది రాంబాబు, మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కోడి, కుక్క వ్యర్థాలతో చేపలకు మేత....పట్టుకున్న ఫిషరీస్ ఇన్స్పెక్టర్ రాజేందర్

## కేసు నమోదు చేసిన ఏలేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలం చుట్టుపక్కల గ్రామాలలో అధికార అనధికార చెరువులలో చేపలను పెంచుతున్న వివిధ జిల్లాల మత్స్యకార కుటుంబాలు విచ్చలవిడిగా చేపల మేతగా మూడు నుండి ఐదు రోజులు కుళ్ళిన కోడి వ్యర్థాలను విశాఖపట్నం నుంచి అనకాపల్లి ఎలమంచిలి నర్సీపట్నం తుని పాయకరావుపేట కత్తిపూడి అన్నవరం తదితర ప్రాంతాల నుండి కోడి వ్యర్థాలను ఏలేశ్వరం పరిసర ప్రాంతాలకు తరలించి వాటిని ఆయా చెరువుల్లో ఉన్న చేపలకు ఆహారంగా వేస్తున్నారు ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఒక ప్రైవేట్ వ్యాన్ లో 12 పీపాల కోడి వ్యర్థాలను తరలిస్తుండగా తిరుమలి అడ్డరోడ్డులో ఆ వాహనం జాడను జర్నలిస్టులు గమనించిన ఫిషరీస్ ఇన్స్పెక్టర్ రాజేందర్ కి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఫిసిరేస్ ఇన్స్పెక్టర్ ఆ ప్రాంతానికి వెళ్లి ఆ వాహనంలో ఉన్న 12 పీపాల కోడి వ్యర్థాలను కనుగొనడం జరిగింది. ఒక్కొక్క పీపాలో సుమారు 150 కేజీలు వంతున1800 కేజీ ల కోడి వ్యర్థాలు కుక్క వ్యర్థాలు రవాణా చేస్తున్నట్లు గమనించి వెంటనే ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించి వ్యాన్ డ్రైవర్ ని వ్యాన్ న్ని కూడా పోలీసులకు అప్పజెప్పారు. దీనితో ఏలేశ్వరం ఎస్ఐ జి. రామలింగేశ్వరరావు వాటిని పరిశీలించి వెంటనే ఆ వ్యర్థాలను భూమిలో పాతించాలని ఫిషరీస్ ఇన్స్పెక్టర్ రాజేందర్ కుమార్ కి ఏఎస్ఐ నారాయణరావు సమక్షంలో పాతి పెట్టేందుకు చర్యలు గైకొనాలని సూచించారు. ఈ కేసుని ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు కూడా శనివారం రాత్రి పరిశీలించారు. వెంటనే ఏలేశ్వరం పారిశుద్ధ్య డంప్ యార్డ్ లో ఆ వ్యర్థాలను జెసిపి సహాయంతో పాతిపెట్టించడం జరిగిందని ఫిషరీస్ ఇన్స్పెక్టర్ రాజేందర్ ఆదివారం తెలిపారు. ఏలేశ్వరం మండలంలో చేపల చెరువులలో విరివిగా వాడుతున్న కుళ్ళిన కోడి వ్యర్థాలతోపాటు కుక్కల మాంసం కూడా వాటితో కలిపి చేపల మేతగా వేస్తున్నట్లు మండలంలో పుకార్లు షికారులు చేస్తున్న నేపథ్యంలో శనివారం రాత్రి ఈ వ్యర్థాలను తరలిస్తున్న వాహనం కంటబడింది. ఇలా చేయడం వల్ల చేపలు తినే మనుషులకు అనేక రోగాలు వస్తాయని అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మండలంలో ఇటువంటి దుస్సహాన్ని చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఫిషరీస్ ఇన్స్పెక్టర్ రాజేందర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. అయితే ఇలా పట్టుకున్న వాహనాలపై రాజకీయ నాయకుల పైరవీలు పార్టీ నాయకుల పైరావీలు కారణంగా ప్రజల ఆరోగ్యం పై ఎంత బాధ్యత ప్రజా నాయకులు వహిస్తున్నారని అనే ప్రశ్నలు వస్తున్నాయి. ప్రజా ఆరోగ్యం పై ప్రజా నాయకులు అధికారులు దృష్టి పెట్టాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇదే కేసులో ప్రభుత్వానికి అధికారులకు హెచ్చరికలు జారీ చేసిన ఉన్నత న్యాయస్థానం తీర్పును శిరసా వహించవలసిన నాయకులు అధికారులపై ఇలాంటి పైరవీలు తీసుకొచ్చి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడంలో ఎంతవరకు న్యాయం ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ కేసుని నీరుగార్చే ప్రయత్నంలో తుని ప్రత్తిపాడు జగ్గంపేట పెద్దాపురం పిఠాపురం వంటి నియోజకవర్గాల నుండి నాయకులు పైరవీలు వస్తున్నట్లు అధికార వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఇలాంటి విషయాల లో ప్రజా నాయకులు కలుగచేసు కోకుండా ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోడి వ్యర్థాలు కుక్క మాంసం వంటి వాటితో ప్రజలకు ఇబ్బందులు కలగజేయకుండా చూడాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. నాయకులే ఇటువంటి వాటి పై గట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే కరోనా కేసులు భారతదేశంలో వ్యాప్తి చెంది 18 మరణాలు సంభవించిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం తరపున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

ఇలాంటి నేపథ్యంలో ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా నాయకులు కోడి వ్యర్థాలు కుక్క వ్యర్థాలు రొయ్యల వ్యర్థాలు చేపలకు వేసి వాటికి ఆహారముగా పెట్టడం వలన ప్రజల ఆరోగ్యం ఎవరికి బాధ్యత ఉందని ప్రశ్నలు వస్తున్న నేపథ్యంలో ఇటువంటి వ్యర్థాలు రవాణా చేస్తున్న వారి కొమ్ము కాయడం ప్రజా నాయకులకు ఎంతవరకు సబువని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వారిపై అధికారులు దృష్టి సారించి ప్రజారోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కే. గంగవరం మండలానికి చెందిన సత్యవాడ గ్రామంలోని సలాది వెంకట్రావు అనే వ్యక్తికి కరోనా పాజిటివ్ వచ్చినట్లుగా ఆదివారం అధికార వర్గాలు పేర్కొంటున్న సమయంలో ప్రజా నాయకులు పైరవీలు ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని విజ్ఞులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అధికారులకు ప్రజా నాయకులకు మనః పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. కోడి కుక్క వ్యర్థాలను తరలిస్తున్న బొలెరో డ్రైవర్ తొండంగి మండలం రావికంపాడు గ్రామానికి చెందిన ఏనుగు హేమంత్ ని అరెస్టు ఎస్సై రామలింగేశ్వరరావు చేశామన్నారు. కోడి కుక్క వ్యర్థాలను రవాణా చేస్తున్న బొలెరో ను సీట్ చేశామని వ్యర్థాలను పాతిపెట్టిన వారిలో ఏఎస్ఐ నారాయణరావు ఫిషరీస్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర కుమార్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నట్లు ఎస్సై తెలిపారు.



# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## ఈ వారం అన్న క్యాంటీన్ దాత మారిశెట్టి రాధాకృష్ణ రామలక్ష్మి దంపతుల మనవడు రేయాన్స్ షణ్ముఖ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణ రామలక్ష్మి దంపతుల మనవడు రేయాన్స్ షణ్ముఖ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా మారిశెట్టి భద్రం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని పత్రం అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, మారిశెట్టి రాధాకృష్ణ, పడాల రాజా, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మారిశెట్టి పృథ్వి, మారిశెట్టి భూవినోద్, దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, పీల మహేష్, బద్దిసురేష్, కింగం రామకృష్ణ, మారిశెట్టి గణేశ్వరరావు, మారిశెట్టి గంగ, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజవర్గం నుండి కడప మహానాడుకు బయలుదేరిన టిడిపి ప్రతినిధులు

## జండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి

ప్రజా భూమి జగ్గంపేట



కడపలో ఈనెల 27, 28, 29 తేదీలలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండగ మహానాడు 2025 కు జగ్గంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో 200 మంది ప్రతినిధులు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ బస్సులకు జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు జ్యోతుల మణి జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కడప మహానాడుకు జగ్గంపేట నియోజకవర్గం నుండి బస్సులలో ప్రతినిధులు బయలుదేరి వెళ్తున్నామని తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని మహానాడుకు నాలుగు మండలాల నుంచి ప్రతినిధులు వెళు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, చదరం చంటిబాబు, అడపా భరత్, జీను మణిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, రేఖ బుల్లి రాజు, పాలకుర్తి ఆదినారాయణ దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ, మండపాక అప్పన్న దొర, నవమాటి ఆనంద్, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, మహిళా శక్తి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో టిడిపి ప్రతినిధులు తరలి వెళ్లారు.

# పచ్చదనానికి పరి రక్షణ మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్ :వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ


ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో పచ్చదనానికి పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే రికార్డు స్థాయిలో 2022 మొక్కలకు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జియోట్యాగింగ్ చేసిన మొక్కలు, వృక్షాలను వీసీ పరిశీలించి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 96 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతికి నెలవుగా ఉండే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మొక్కలను, వృక్షాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని అన్నారు. మానవుల ఆరోగ్య పరిస్థితులను వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించినట్లు మొక్కలు, వృక్షాల పరిస్థితులను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పర్యావేకిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ బోటనీ విభాగం సహకారంతో విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రికార్డు స్థాయిలో 2022 మొక్కలకు, చెట్లకు జియోట్యాగింగ్ చేసామని తెలిపారు. ప్రాంగణంలో మొత్తంలో ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయి, ఏ ఏ జాతుల జాతుల సంఖ్య ఎంత ఉంది, అరుదైన జాతుల వివరాలు ఇలా అనేక అంశాలు జియోట్యాగింగ్ ద్వారా తెలుస్తుందన్నారు. అంతరించిపోతున్న అడవి నాభి, గుమ్మడి తీగ మొక్క, మారేడు, తెల్ల తీగ, ఇరుగుడు చెట్టు, పొడపత్రి వంటి జాతులను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గుర్తించామన్నారు. 2022 రకాల మొక్కలను, చెట్లను బోటనీ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు జియో ట్యాగింగ్ చేసారని, వీటిలో 236 రకాలు ఉండగా 62 కుటుంబాలకు చెందిన 182 జాతుల మొక్కలు, చెట్లు గుర్తించామని చెప్పారు. జియో ట్యాగింగ్ ద్వారా చనిపోయినా, ఎవరైనా కొట్టివేసినా ఆ వివరాలు తెలుస్తాయని, వాటి స్థానంలో కొత్తవి నాటడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అన్ని మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయాల్లో ఇంత పెద్ద స్థాయిలో మొక్కలకు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసిన ఘనత ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికే దక్కుతుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని పచ్చని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దాలనే తన సంకల్పానికి సహకారం అందిస్తున్న వృక్ష శాస్త్ర విభాగానికి అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక

ప్రజాభూమి అమలాపురం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 31 వ తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రానున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరు లో బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొంటారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతారు. ఆయన పర్యటన దాదాపు ఖరారు కావడంతో అధికారుల బృందం సంబంధించిన బహిరంగ సభ ఏర్పాట్లు చేపడుతున్నారు. సభా వేదిక ప్రాంతాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి ఓఎన్జిసి సైట్లో హెలిపాడ్, చెయ్యేరు లోబహిరంగ సభ నిర్వహించే ప్రదేశాలను అధికారుల బృందం సోమవారం పరిశీలించారు. అమలాపురం ఆర్డీవో కే మాధవి, సిఐ ఎం మోహన్ కుమార్, ఎస్ఐ డి.జ్వాలసాగర్, రెవిన్యూ అధికారులు సిహెచ్ గున్నేపల్లి లోని ఓఎన్జిసి సైట్ లో హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలాలు పరిశీలన చేసారు.

## వారణాసి చిత్రయూనిట్ కు అభినందన


ప్రజాభూమి అమలాపురం



అడబాల ప్రొడక్షన్స్ నిర్మా ణంలో అడబాల రాహుల్ రాయి దర్శక త్వంలో యూట్యూబ్లో విడుదలై విజయవంతంగా ప్రదర్శిత మవుతున్న వారణాసి చిత్ర యూనిట్ ను కొత్తపేట శాసనస భ్యులు బండారు సత్యా నందరావు అభినందిం చారు స్థానిక పట్టణం లోని ఎస్వీ రెసిడెన్సీ లోని కన్వెన్షన్ హాల్లో కళాపో షకులు అరిగెల బలరా మమూర్తి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించా రు. ఈ సందర్భంగా శాసనస భ్యులు మాట్లాడుతూ నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తి దాయకమైన అంశంతో చిత్ర యూనిట్ ఎంతగానో శ్రమించి సామాజిక స్పృహను పెంపొం దించిందన్నారు ఇటువంటి మంచి చి త్రాలు మరిన్ని సమాజంలో మంచి పరివర్తనను తీసుకుని వచ్చే దిశగా రూపొందించాలని ఆయన అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రేక్షకులకు మంచి సందేశం ఇస్తున్న ఈ చిత్రాన్ని ఆదరిం చాలని పిలుపునిచ్చారు. ఈ చిత్ర చిత్రీకరణ ఆద్యంతం కోనసీమ లోనే చిత్రీకరించడం జరిగిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అందాలు కూడా ఈ చిత్రం ద్వారా బాహ్య ప్రపంచానికి తెలిసేలా,దర్శకుడు ప్రతిభతో పాటు నటీ నటులందరూ కూడా చాలా చక్కగా నటించడం ద్వారా చక్కగా చిత్రీక రించి ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న అంశా లలో ప్రధానమైన చిన్నారులపై మానభంగాలు అనే అంశాన్ని సున్నితంగా అశ్లీలత లేకుండా చిత్రీ కరించారని డీఎస్ఓ ప్రశంసించారు తదనంతరం ఈ చిత్రంలోని ముఖ్య సన్ని వేశాలను ప్రదర్శించి దర్శకుడు అడబాల రాహుల్ రాయిని ఘనంగా సత్క రించారు.సన్మానానికి ప్రతిస్పందన వ్యక్తపరుస్తూ దర్శకుడు అడబాల రాహుల్ రాయ్ సమాజం పట్ల ఒక నిబద్ధతతో ఈ చిత్రం తీయడం జరిగిందని ఈ చిత్రంలో ఇచ్చిన సందేశం బాగుందని ముద్దులై కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానంద రావు ఈ చిత్రాన్ని తన చేతుల మీదిగా విడుదల చేశారని తెలియజేశారు. యూట్యూబ్ ఛానల్ లో ప్రసారమవుతున్న వార ణాసి చిత్రాన్ని అందరూ కూడా ఆదరించాలని సమాజానికి పిలుపునిచ్చారు

## వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అభ్యర్థి ......?

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ నియామకం పై జనసేన పార్టీ నాయకులు మండి పడుతు న్నారు. కూటమి నాయకులు కంచిపల్లి అబ్బులు పేరును ఆమోదించి చైర్మన్ గాప్రకటించారు. కాగా సీనియర్నా యకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో చైర్మన్ గిరి మళ్ళీ మొదటికి వచ్చింది. వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా కంచిపల్లి అబ్బులు పేరు పట్టణ జనసేన నేతలు ఖరారు చేయడంతో ఒక్క సారిగా సీనియర్ నేతలు భగ్గుమన్నారు. పార్టీ పెట్టినప్పటి నుంచి వున్న నేతలను కాదని కొత్తగా వచ్చిన నేతకు ఇవ్వడం సరి కాదంటూ సోషల్ మీడియా లో హోరెత్తించారు. ఇదికాస్త జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి హరి ప్రసాద్ కు చేరింది. దాంతో సీనియర్ పేరు ను ప్రపోజల్ చేయమని స్థానిక నేతకు చెప్పారు. అప్పటికే అబ్బులు పేరు మొదట చెప్పడంతో రెండవ పేరు కు ఎమ్మెల్యే నిరాకరించారు. దాంతో కొంతమంది జనసేన నేతలు మంగళగిరి పార్టీ ఆఫీస్ కు పయనం కదుతున్నట్లు తెలుస్తోంది. దేవస్థానం చైర్మన్ పదవి ఆశించిన జనసేన సీనియర్ నాయకుల పేర్లు పట్ల అమలాపురం టిడిపి లోని బలమయిన నేతలు సుముఖంగా లేక పోవడంతో అబ్బులు పేరును సూచించారని చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హాయాంలో కంచిపల్లి చైర్మన్ గానియమించ బడ్డారు. ఇదిలా ఉంటే జనసేన సీనియర్ నేతల్లో ఒక్కరికి చైర్మన్ ఇవ్వాలి అంటూ ఆ పేర్లు అధిష్టానం దృష్టిలో పెట్టడంతో రాజకీయం రసవత్తరంగా మారనుంది.

## తుల్యభాగా నదిలో దూకి విద్యాకమిటీ చైర్మెన్ మృతి

ప్రజాభూమి,కాజులూరు.





మండల పరిధిలోని గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మెన్, మండల వర్తక సంఘం సభ్యుడు కొలిశెట్టి సత్యం (స్వామి 43) కరప మండలం గొర్రిపూడి వద్ద తుల్యభాగ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటనకు సంభందించి పోలీసులు, స్థానికులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. స్వామి శనివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో తన మోటారు బైక్ తో వెళ్లి బైక్, సెల్ ఫోన్, చెప్పులు రోడ్డుపై వదలి వంతెనపై నుంచి తుల్యభాగా నధిలో దూకేశాడు. ఆపై ఊపిరాడక కేకలు వేయటంతో సమీపంలోని కాలువ రేవులో బట్టలు ఉతుకుతున్న మహిళలు, స్థానికులు ఎవరో నీటిలో దూకినట్టు గమనించి బైక్, సెల్ ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని స్వామికోసం వెతికేప్రయత్నం చేసారు. రాత్రి సమయం కావటంతో అతని ఆచూకీ దొరకలేదు. విషయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు తెలియడంతో జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టి, మంత్రి అధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ సాన్ మోహన్ చొరవ తీసుకుని ఎన్ డీ ఆర్ ఎఫ్ బృందాలలతో వెతికించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం పోలీసులు, రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడ రెస్క్యూటీమ్ వచ్చి హైస్పీడ్ బోట్లతో కాలువను జల్లిడ పట్టారు. దీంతో సాయంత్రం సమయంలో తణుకువాడ, గొర్రిపూడి గ్రామల సరిహద్దులో స్వామి మృతదేహం లభించింది. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్వామి కి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. స్వామి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు స్వామి అందరితో అలవోకగా కలి మెలిసి ఉండేవారు . పోలీసులు బాడీని పోస్ట్ మార్టం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు కరప పోలీసులు, రాజకీయ నేతలు, తదితరులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గొల్లపాలెంలో వ్యాపారసంస్థలు స్వచ్ఛందంగా బంద్.

ప్రజాభూమి,కాజులూరు.




కాజులూరు మండలం గొల్లపాలెం, ఆర్యావటం తదితర గ్రామాలలో సోమవారం వ్యాపారసంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించాయి. గొల్లపాలెంకు చెందిన మండల వర్తక సంఘం సభ్యుడు కొలి శెట్టి సత్యం (పాలావు సెంటర్ స్వామి) శనివారం రాత్రి కరప మండలం గొర్రిపూడి వద్ద తుల్యభాగ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆదివారం పోలీసులు, రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడ రిస్క్యూటీమ్ వచ్చి హైస్పీడ్ బోట్లతో కాలువను జల్లిడ పట్టి వెతకగా ఆదివారం సాయంత్రం తణుకువాడ, గొర్రిపూడి గ్రామల సరిహద్దులో స్వామి మృతదేహం లబించింది. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా సోమవారం స్వామి పార్ధీవ శరీరం గ్రామానికి చేరుకుంది. కుటుంభ సభ్యులు మృతదేహనికి ఘనంగా అంత్యక్రియాలు నిర్వహించారు. వర్తక సంఘ నిర్వహణలో కీలకంగా వ్యవహరించే స్వామి అకాల మరణానికి సంతాపంగా వర్తక సంఘం బంద్ ప్రకటించింది. కాకినాడ, కోటిపల్లి రహదారిలోనూ, పలు ప్రదాన వీదులలోనూ ఉన్న దుఖానాలతోపాటు పలు వ్యాపార సంస్థలు, ప్రైవేటు కార్యాలయాలు స్వచ్యందంగా తమ కార్యకలాపాలను మూసివేసాయి.

## అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి అత్యంత ప్రధానం: జిల్లాకలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం





అర్జీలను నిబద్ధత నాణ్యతతో పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో ప్రజా సంతృప్తి అనేది అత్యంత ప్రధానమని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి సర్వ శిక్ష ప్రోగ్రాం కోఆర్డినేట్ జి.మమ్మీ, డ్వామా పిడి మధుసూదన్, డి ఎల్ డి వో రాజేశ్వరరావు, ఎస్ డి సి పి కృష్ణమూర్తి లు లతో కలసి అర్జీదారుల నుండి 211 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు తప్పక పరిష్కారం లభిస్తుందనే భరోసా అధికారులు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలోనూ సంక్షేమం, అభివృద్ధి పరంగా వచ్చిన ప్రతి ఆర్జీని సకాలములో పరిష్కరించా లన్నారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో ప్రజా సమస్యల పరిష్కారమే తొలిమెట్టన్నారు. గడువులోగా సమస్యను అర్జీల పరిష్కార సంతృప్తి స్థాయి గ్రేడును పెంచేందుకు అధికారులు కృషి చేయాల న్నారు. ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టిసారించారని క్రమం తప్ప కుండా ప్రతి అంశంపైనా సమీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్లు ఎంపీడీవోలు, సర్వేయర్లు తదితరులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజసమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్య పరిష్కార సామ ర్థ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టినప్పుడే పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ప్రతిఅర్జీని పారదర్శకత, జవాబుదారీతనం తో పరిష్కరించాల న్నారు. అందిన ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించి వివరణ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సావధానంగా విని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించేం దుకు ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారుల సమక్షంలోనే అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగానికి స్పష్టమైన మార్గనిర్దేశం చేయడం జరిగిందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీ మాస్ ర్యాలీ అధికారులతో నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 29వ తేదీ రైతులతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. డిఆర్ఓ రాజకుమారి ప్రసంగిస్తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పౌరుల సమస్యలను, ఫిర్యాదులను ప్రభుత్వ శాఖలు, అధికారులు, సంస్థలకు తెలియపరచి వాటికి పరిష్కారాన్ని పొందడానికి రూపొందించబడిన వ్యవస్థని, ఈ వ్యవస్థ పౌరులకు ప్రభుత్వ సేవలను అందించేందుకై సుపరిపాలన దిశగా ఆవిర్భవించిందన్నారు. ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత, ఫిర్యాదుదారునికి ఒక ప్రత్యేకమైన రిజిస్ట్రేషన్ %×ఙ% లేదా నంబర్ ఇస్తారని ఈ నంబర్ ద్వారా, వారు తమ ఫిర్యాదు యొక్క పరిష్కార స్థితిని ఆన్లైన్లో లేదా కాల్ సెంటర్ 1100 ద్వారా తెలుసుకొనవచ్చునన్నారు. ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత పెరగాలన్నారు. ఫిర్యాదుల ద్వారా లభించిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా ప్రభుత్వ సేవలను మెరుగు పరచడానికి అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి మరియు పౌరులకు మధ్య వారధిగా అధికారులు పనిచేస్తూ సుపరిపాలన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు వికాస జిల్లా మేనేజర్ గోళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటన: జిల్లాకలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ఈనెల 31వ తేదీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముమ్మిడివరం నియోజ కవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాప నలు చేస్తారని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు, సోమవారం స్థానిక మండల పరిధిలోని సిహెచ్ గున్నేపల్లి లో ముఖ్యమంత్రి వర్యుల పర్యటన ముందస్తు ఏర్పాట్లకు సంబంధించి హెలికాప్టర్ ల్యాండింగ్ కొరకు హెలిప్యాడ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం తొలుతగా పరిశీ లించింది. అనంతరం కాట్రేనికోన మండలం చెయ్యే రు గ్రామంలో ప్రభుత్వ, దాతలు, ప్రజలు భాగస్వా మ్యంతో జిల్లాస్థాయిలో ప్రారంభించే (పి4) కార్యక్రమ సభ, బహిరంగ వేదిక ఏర్పా ట్లను బృందం పరిశీలించింది. అదే విధంగా చెయ్యేరు సభా వేదిక సమీ పంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం చెరువుల పథకం ద్వారా రూ.9 లక్షల 80 వేల అంచనా వ్యయంతో పూడిక తీస్తున్న చెరువు అభివృద్ధి పనులను బృందం పరిశీలించింది. ఈ యొక్క చెరువు పూడికతీత అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ము ఖ్యమంత్రివర్యులు నిశితంగా పరిశీలించనున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు చెయ్యేరు గ్రామ అభివృద్ధి గ్రామంలో వివిధ ప్రభుత్వ పథకాలు అమలు తీరు భౌగోళిక విస్తీర్ణం జనాభా తదితర వివరాలను సేకరించి సిద్ధం చేయాలని జిల్లా పంచా యతీ అధికారి శాంత లక్ష్మిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏర్పాట్లకు సంబం ధించి శాఖల అధికారులకు ఆదేశాలు సూచనలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ బి కృష్ణారావు, డ్వామా పథక సంచాలకులు ఎస్ మధుసూదన్,ఆర్ అండ్ బి ఎస్ ఇ బి రాము, పంచాయ తీరాజ్ ఎస్.ఇ, పి. రామకృ ష్ణారెడ్డి, ఆర్డీవో కే మాధవి, నాయకులు దాట్ల రాజేష్, చెల్లి సురేష్ ఎంపీడీవో వెంకటాచలం తాసిల్దార్ సునీల్ కుమార్, ఉప తాసిల్దార్ గోపాలకృష్ణ సీఐ మోహన్ ఎస్ హెచ్ ఓ అవినాష్ నరేగా ఏపీవో బి చంద్ర మోహన్ గ్రామ పెద్దలు క్షేత్రస్థాయి సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## మనం అందరం కలసి పని చేస్తే జిల్లాను టిబి రహిత సమాజాన్ని నిర్మించడం సాధ్యమే...

### - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీమతి పి. ప్రశాంతి అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో టి బి ఫోరమ్ సమావేశం నిర్వహించారు. టిబి ఫోరమ్ వేదిక గా ప్రబలిత టిబి నిర్మూలన కార్యక్రమం చేపట్టడం పై వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయటం లో సమన్వయ శాఖల అధికారులు మెరుగైన పనితీరు చూపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. నిక్షయ్ మిత్ర రిజిస్ట్రేషన్ డ్రైవ్, వంద రోజుల ఇంటెన్సిఫైడ్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రాం జూన్ 2 నుంచి ప్రారంభించు కోవలసిన ఉంటుందన్నారు. తూర్పు గోదావరి క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 2 2025 నుంచి 100 రోజుల కార్యక్రమం ద్వారా టిబి కారణంగా జరిగే మృత్యుదరాన్ని తగ్గించడం మరియు ప్రజలలో ముందస్తు జాగ్రత్తలు పై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను కేంద్రంగా తీసుకొని జిల్లాలో విస్తృత స్థాయిలో ఐ ఈ సి (సమాచారం, విద్య, సంభాషణ) కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. నోటిపై అయిన టిబి కేసుల్లో మరణాల రేటును తగ్గించేందుకు ప్రత్యేక టిబి చికిత్స విధానాలు అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. దుర్భలమైన ప్రమాదమున్న వర్గాలలో స్క్రీనింగ్ చేయడం, ముఖ్యంగా కిగతంలో టిబి వచ్చిన వారు, టిబి రోగుల కుటుంబ సభ్యులు, పోషకాహార లోపంతో ఉన్నవారు, దయాబెటిస్ ఉన్నవారు, హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులు గుర్తించి తగిన ముందస్తు చికిత్స అందజేయడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా 60 సంవత్సరాలు పైబడి వారు , పొగ త్రాగడం, మద్యపానం చేసే చరిత్ర ఉన్నవారు విషయంలో తగిన సమాచారాన్ని అందించి అవగాహనా కల్పించడం ముఖ్యం అన్నారు.

టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు స్క్రీనింగ్ మరియు నిర్ధారణ ముఖ్యం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో ఎన్ ఏ ఏ టి ఎక్స్-రే వంటి ఆధునిక నిర్ధారణ పద్ధతులను ఉపయోగించి ప్రారంభ దశలోనే టిబిని గుర్తించి చికిత్స అందించనున్నారు. తొలి దశలో వ్యాధిని గుర్తించి చికిత్స అందించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. సమాజ భాగస్వామ్యం చెయ్యాలని, జన్ భాగిదారీ ద్వారా విస్తృతంగా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకుని వెళ్లడం ముఖ్యం అని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. ప్రభుత్వ లైన్ శాఖలు , స్వచ్ఛంద సంస్థలు ( ఎన్జీవో లు ) , ప్రజాప్రతినిధులు , ప్రైవేట్ వైద్యులు , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ,.స్థానిక క్లబ్బులు, సంఘాలు., దాతలు , పరిశ్రమలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు.

నిక్షయ్ మిత్ర రిజిస్ట్రేషన్ డ్రైవ్ : నిక్షయ్ పోషణ యోజన మరియు నిక్షయ్ మిత్ర క్రింద 100% సాయం అందించడంపై దృష్టి, టిబి గురించి అవగాహన పెంచి, టిబి పట్ల ఉన్న అపోహలను తొలగించడం ,ప్రారంభ దశలోనే టిబిని గుర్తించి, చికిత్స మరియు పోషకాహారం అందించేందుకు మద్దతు ఇవ్వడం , సమాజాన్ని చురుకుగా భాగస్వామిగా మార్చి టిబి నివారణను ప్రోత్సహించడం పై వైద్య అధికారులు పలు సూచనలు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి . చిన్న రాముడు , జిల్లా లెప్రసి ఎయిడ్స్ టీబీ నివారణ అధికారి డా ఎన్ వసుంధర , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ,కె . వెంకటేశ్వరరావు , డి సి హెచ్ ఎస్, డా .యెన్ . పద్మ , జిల్లా ఇమ్యూ నై జేషన్ అధికారిణి డా . పి . కోమల , డిపిఆర్వో వై..బాలకృష్ణ అన్ని శాఖల జిల్లా అధికారులు , ప్రోగ్రాం అధికారి డా .షమ్మి కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ కోనసీమజిల్లాలోని గోదావరిలో యువకులు గల్లంతు

ప్రజాభూమి అమలాపురం



ముమ్మిడివరం మండలం కమినిలంక సమీపంలొ గోదా వరి స్నానానికి వెళ్లి ఎనిమిది మంది యువకులు గల్లంత య్యారు. కె గంగవరం మండలం శేరులంక గ్రామంలో ఒక ఇంటికి శుభకార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన యువకులు ప్రక్కనే వున్న గోదావరి స్నానానికి వెళ్లి గోదావరిలో పదకొండుమంది దిగారు. వారిలో ఎనిమిది మంది గల్లంతయ్యారు. వీరిలో కాకినాడకు చెందిన వారు నలుగురు వున్నారు. మండపేటకు ఐ పోలవరం నకు చెందినవారు ఉన్నారు. అక్కడకు వచ్చిన కుటుంబాలు శోకసముద్రంలో మునిగి పోయారు. పోలీసులు స్థానికులు గాలింపు చర్యలు చేపడుతు న్నారు. పూర్తి వివారాలు తెలియ వలసివుంది.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

### : మాజీ మంత్రి చెల్లిబోయిన

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం రూరల్ నియోజ కవర్గం బొమ్మూరు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడియం మండల ముఖ్య నాయకుల సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, మాజీ రాష్ట్ర బ్యూటి ఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ,మండల కమిటీలు పున:నిర్మాణం చేసి పార్టీని బలోపేతం చేసే దిశగా అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు,ఈసారి నియమించే కమిటీలోని సభ్యులు అందరూ పార్టీని ప్రజలకి మరింత చేరువ చేసే విధంగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదల స్టాలిన్, గిరజాల బాబు,తాడాల చక్రవర్తి,ఈలి గోపాలం,కొండపల్లి పట్టియ్య, సాపిరెడ్డి సూరిబాబు,చింతపర్తి రాంబాబు, అయినవిల్లి వెంకటేశ్వరరావు,కట్టా జామిందర్,గుబ్బల నాగార్జున,బడుగు చిన్ని,విప్పర్తి ఫణి,పితాని హరి కృష్ణ,చింతపర్తి చిట్టి బాబు,పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండరాముని దర్శించుకున్న మంత్రి అచ్చం నాయుడు

### ఆలయ సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ఒంటిమిట్ట:

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు సోమవారం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా మంత్రిని స్వాగతించి, విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను ఆయనకు అందజేశారు. ఆలయ పర్యటనలో ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు."ఒంటిమిట్ట రామాలయం ఎంతో పవిత్రమైనది. రామనవమి బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తారు. ఇలాంటి దివ్యక్షేత్రాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నాను," అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మండల తహసీల్దార్ వెంకటరమణమ్మ, జాయింట్ డైరెక్టర్ డా. శారద, అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఉమా, డా. స్వాతి, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, సిద్ధవటం మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరి, మండల నాయకులు దున్నూతల రఘురామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, దిలీప్ కుమార్, పసుపులేటి వెంకటరమణ, సన్నీ, వినోద్ రెడ్డి, నవీన్ కుమార్, రోశయ్య, మల్లిఖార్జున లు పాల్గొన్నారు.

## యోగాతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పదిలం

### పూర్వపు విద్యార్థుల కలయికలో ప్రధాన అర్చకులు :శ్రీవీణ




ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆశీర్వాదం ఇచ్చేందుకు విచ్చేసిన అపర అయోధ్య ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చకులు శ్రీ వీణా రాఘవాచార్యులు భారతీయ సంస్కృతి సంప్రదాయం, సనాతన ధర్మం గురించి వివరించడంతోపాటు.. భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు యోగ తో ప్రతి ఒక్కరి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యోగ ప్రాధాన్యతను విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనంలో సైతం వీణా విశిష్టతను వివరించి యోగాసనాలు చేయించడం.. అందరినీ ఇది ఎంతగానో ఆకట్టుకుంది.. ముందుగా ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాల క్రితం పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు ఆదివారం పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరిట అంతా కలిసి ఉత్సాహంగా గడిపారు నాడు విద్యా బోధన చేసి ఉన్నత స్థాయికి ఎదగడానికి కారణమైన గురువులను సత్కరించి పూలమాలలు దుశాల వాళ్ళతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు చిన్ననాడు చదువుకున్న తరగతి గదుల్లో కలియతిరిగి జ్ఞాపకాలను మరణం చేసుకున్నారు ఈ సందర్భంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు, ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రధాన అర్చకులకు స్వామివారికి పూర్వపు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.


## వధూవరులను ఆశీర్వదించిన పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు సమీపంలో ఉన్న షాదీఖానా లో నిర్వహించిన షేక్ నాగిని భాష కుమార్తె నూర్ ఏ చష్మి, పెళ్లి కుమారుడు అజంతుల్లా ల వివాహ వేడుకలకు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, కాశీంవలి లు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాల తో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున 4,12,500 రూ. చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజాభూమి, పులివెందుల

బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున కడప జిల్లా కలెక్టర్ 4,12,500 చెక్కును సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిడి మేడం ద్వారా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాల రెడ్డి కి చెక్కునుఇవ్వడం జరిగింది. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి చేతుల మీదుగా దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అధ్యక్షతన బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యేవరదరాజుల రెడ్డి మాట్లాడుతూ దీక్షిత కుటుంబానికి చెప్పిన విధంగానే ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంద న్నారు. నిందితుని కఠినంగా శిక్షించేంతవరకు వదిలే పెట్టే ప్రసక్తే లేదన్నారు. పిల్లలు లేనప్పుడు తల్లిదండ్రుల బాధ వర్ణణాతీతమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు అశోక్, గంగయ్య, మనోహర్, మాణిక్య రావు, మణి, చిన్నా, నేసే రవి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## గండి అంజన్నను దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి, చక్రాయపేట



కడపలో జరగబోవు మహానాడు కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు సోమవారం గండిక్షేత్రం కు చేరుకుని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గండి శ్రీ వీరాంజనేయ స్వామి ని దర్శించుకున్న వారిలో రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుక్కె మనోహర్ నాయక్ లు ఉన్నారు. అనంతరం అర్చకులు వారికి గండి ఆలయ చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగి రెడ్డి, గోటూరు నాగభూషణం, మహబూబ్ షరీఫ్, శివయ్య, వేణుగోపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు పండుగ మహానాడుకు మైనారిటీ సోదరులు తరలిరావాలి

### రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



ప్రజాభూమి, పులివెందుల

నేటి నుండికడపలో మూడు రోజులపాటు 27,28, 29,వ తేదీల్లో జరిగే మూడు రోజుల పసుపు పండగ మహానాడుకు మైనారిటీలు సోదరులు తరలిరావాలని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా సోమవారంఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ముద్దుబిడ్డ అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జరుపుకునే పండుగ మహానాడు. అన్న ఎన్టీఆర్ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 6 నెలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారు అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుంది అన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. అభివృద్ధి అంటే గుర్తొకొచ్చేది చంద్రబాబు అని అన్నారు.ఐటి, అనేక పరిశ్రమలు స్థాపించిన విజన్ ఉన్న గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి సృష్టికర్త చంద్రబాబు అలానే 2019 వైసీపీ పాలనను అంతమొందించటానికి పాదయాత్ర లేదంటే దండయాత్ర అని యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టించి తనను తాను నాయకుడిగా మలచుకుని పార్టీకి కార్యకర్తలకి అండగా ఉంటూ కార్యకర్తలే నా కుటుంబం అంటూ ముందుకు నడుస్తున్న యువ నాయకుడు లోకేష్ అన్నారు.దేశంలో ఏదైనా సెక్యులర్ పార్టీ ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని అన్నారు.పార్టీ స్థాపిం చిన నాటి నుంచి మైనార్టీలు పార్టీకి అండగా ఉన్నారు మరీ ముఖ్యంగా 2019-2024 జగన్ అరాచక పాలనలో మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారన్నారు. 2024లో పార్టీ అధికారం రావడానికి మైనార్టీల కృషి ఎంతో ఉందని ఇక ముందు కూడా పార్టీకి అండగా ఉంటారు అని మైనారిటీ సోదరులందరూ కలిసి పెద్ద ఎత్తున మహానాడుకు తరలిరావాలనిఆయన పిలుపు నిచ్చారు.

## లోక నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినట్లు నీతి అయోగ్ ప్రకటించడపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వేంపల్లి లో బీజేపీ నాయకులతో కలసి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని గా మోడీ బాధ్యతలు స్వీకరించినపుడు ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతి మార్గంలో పయనించి నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. మోడీ నాయకత్వంలో స్పష్టమైన లక్ష్యం తో భారత దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో మౌలిక వసతులు, డిజిటల్ రంగాల్లో దేశం ఎంతో పురోగతి సాధించిందని చెప్పారు. 2047 కల్లా వికసిత్ భారత్ గా అవతరించేందుకు ఈ విజయం దోహద పడుతుందని అన్నారు. 13 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా 11సంవత్సరాలు ప్రధానిగా అంత్యోదయే లక్ష్యంగా నరేంద్ర మోడీ సూపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ వల్ల ప్రజల్లో విశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి శివ శంకర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, ఈశ్వర్ రెడ్డి, తులసి నాయుడు, రంగారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, సురేష్ సునీల్ కుమార్, జగదీష్, రెడ్డయ్య పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

ప్రజాభూమి, పులివెందుల



యోగా ద్వారానే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం అని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్,మున్సిపల్ కమిషనర్ డి. రాముడు లు అన్నారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో కమిషనర్ రాముడు అధ్వర్యం లో యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు వెంకట రామిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరిక వ్యాయామం కలుగుతుంది అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో భాగంగా ప్రతి రాష్ట్రం లోనూ నెల రోజుల పాటు యోగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ప్రతి ఒక్కరూ యోగా గురించి తెలుసు కోవాలని యోగా గురువు వెంకట రామి రెడ్డి అన్నారు.అనంతరం కొన్ని యోగా ఆసనాలు వేయించారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రకు సంఘీభావం తెలిపిన రాష్ట్ర చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

ప్రజాభూమి, పులివెందుల



పెనుగొండ నియోజకవర్గం నుంచి సైకిల్ మీద కడప మహానాడుకు వెళ్తున్న తెలుగుదేశం పార్టీ కార్యక ర్తలకు పులివెందుల రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పులివెందుల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లి వెంకటరామిరెడ్డి లు ఘన స్వాగతం పలికి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారికి బిస్కెట్ ప్యాకెట్లు ,కూల్ డ్రింక్స్, వాటర్ బాటిళ్లు, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ,చంద్రబాబు నాయుడు పై ఉన్న ప్రేమతో పెనుకొండ నియోజకవర్గం నుంచి ఈ సైకిల్ యాత్రను కొనసాగింపజేస్తున్నామన్నారు. నేడు జరగబోయే మహానాడు కార్యక్రమంలో పాల్గొంటామని వారు తెలిపారు.

## రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య ను కలిసిన మైనార్టీ బిసి నేత యాట్ల.

ప్రజాభూమి,కాజులూరు.



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ను మర్యాద పూర్వకంగా రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు కలిసారు. ఈమేరకు ఆయన హైదరాబాద్ బీ.సీ భవన్ లో కృష్ణయ్య ను కలిసి కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రకటన చేయడంపై కృష్ణయ్య ఉద్యమ పోరాటాలు ఫలితమే అని అభివర్ణించారు.ఆయనకు ఈ సందర్భంగా యాట్ల ధన్యవాదాలు తెలిపారు.ఈసంర్భంగా యాట్ల మాట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు, ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖా, బీసీ చట్టం, పూలే జయంతి రోజున ప్రభుత్వం శెలవు దినంగా ప్రకటించాలని, పలు అంశాలు పై చర్చించారు.అనంతరం ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు.అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి, సామాజిక విప్లవకారిణి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేకు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని వచ్చే పార్లమెంటు సమావేశాలలో ప్రతిపాదన చేయాలని కోరారు. అవసరమైతే ప్రైవేట్ బిల్లు పెట్టాలని ఆయనకు ఈసంధర్భంగా యాట్ల పలు వినతులుతో కూడిన వినతి పత్రం అందజేశారు.యాట్ల చూపించి కోరిన పై విషయాలకు కృష్ణయ్య స్పందించి తప్పకుండా పార్లమెంట్ లో చర్చిస్తానని తెలిపారని ఈసంధర్భంగా యాట్ల నాగేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీలా వెంకటేష్, వై. భార్గవ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ ను విమర్శించే స్థాయి 'పిల్లి 'కు లేదు

### నిరాధారమైన ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. తెలుగు దేశం పార్టీ నాయకులు ధ్వజం.

ప్రజాభూమి,రామచంద్రపురం.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై స్థాయి మరచి విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టేకుమూడి సత్యనారాయణ, కాటే సుబ్రమణ్య%శీ%లు తదితరులు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ తన స్థాయికి మించి మంత్రి సుభాష్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఆరాధ్యుడుగా, నియోజవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగానే కాకుండా, వ్యక్తిగతంగా లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజల కష్టసుఖాల్లో ఆర్థికంగా, మానసికంగా నిత్యం భరోసా ఇస్తున్న మంత్రిపై అవినీతి ఆరోపణలు చేయడం నీచమైన సంస్కృతి అని విమర్శించారు. సొంత ప్రయోజనాలు చూసుకునే వ్యక్తి అయితే ప్రజల కోసం తన సొంత నిధులు హెచ్చించి కష్టాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయాలు, జాబ్ మేళాలు, విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివించడం వంటి కార్యక్రమాలు ఎవరైనా చేస్తారా అని ప్రశ్నించారు. గొప్ప గొప్ప మేధావులు ఉన్న కృష్ణా జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఉన్నత ఆశయాలతో పనిచేస్తున్న మంత్రి సుభాష్ కు మీకు పోలిక ఏంటి అని ప్రశ్నించారు. 'పిల్లి'కి బిక్షం పెట్టని వారు కూడా.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లడం తప్పు కాదు కానీ, వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణమన్నారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి చేయలేని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం కేవలం 11 నెలల్లోనే చేయడం చూసి ఓర్వలేక మంత్రి సుభాష్ పై, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం నీచ సంస్కృతి అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే నియోజవర్గంలో అన్ని పనులు జరుగుతున్నాయని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని, వైఎస్ఆర్సిపి స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించే దుష్ప్రచారం ఆపాలని ఆగ్రహం వ్యక్తం చేశార. గత వైఎస్ఆర్సిపి పాలనలో జరిగిన భూ దందాలు, మైనింగ్ మాఫియా, మద్యం మాఫియా, గంజాయి రవాణా వంటి అక్రమాలు ప్రజలందరికీ తెలుసు అన్నారు. అందుకే ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అలాగే రైతుల దగ్గర నుంచి తడిసిన ధాన్యాన్ని ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి, రైతులకు 24 గంటల్లోపే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి పలు నిర్ణయాలు తీసుకుంటుందని, వీటివల్ల ఎవరూ ఇబ్బందులు పడరన్నారు. జగన్ పై విమర్శలు నుద్దేశించి మాట్లాడుతూ విమర్శలు స్వీకరించలేని వాళ్లు ఎదుటివారిపై విమర్శలు చేయకూడదని సూచించారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ చేసిన అక్రమాలు చూసే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. గత వైసిపి పాలనలో ఇసుక రవాణా చేసిన వారే కొనసాగుతున్నారని, మా పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, జాస్తి విజయలక్ష్మి, రవ్వా భూషణం, అల్లం శ్రీనివాస్, భీమారావు, గోపాలకృష్ణ, విజయలక్ష్మి పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మహిళల లైంగిక వేధింపులు చట్టం 2013 పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి, మార్కాపురం



మార్కాపురం ఆరవ అదనపు జిల్లా కోర్టు హాల్లో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆరోవ అదనపు జిల్లా జడ్జి శుభావాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ భారతదేశంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయలలో మహిళలపై లైంగిక వేధింపుల నుంచి రక్షణ కలిగించడానికి ఈ చట్టం ఏర్పడిందన్నారు. ఈ చట్టం 2013 డిసెంబర్ 9న అమల్లోకి వచ్చిందన్నారు. రాజస్థాన్ లో ఓ సామాజిక కార్యకర్త బాల్య వివాహం అడ్డుకున్నదన్న కారణంతో ఆ కార్యకర్తపై జరిగిన అత్యాచార సంఘటనుండి ఈ చట్టం రూపొందినట్లు తెలిపారు. మహిళలు ఈ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని. ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలలో లైంగిక దాడికి గురవుతున్న మహిళలు నిర్భయంగా కోర్టు ద్వారా న్యాయ సహాయం పొందవచ్చు అని తెలిపారు. పారా లీగల్ వాలంటీర్ ఈ చట్టంపై మహిళలకు అవగాహన కల్పించి న్యాయ సహాయం చేయాలని సూచించారు. మన దగ్గరకు వచ్చిన బాధితులకు మేమున్నాం అండగా మీకు ఏమి కాదని భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు రామచంద్ర ఉషశ్రీ మహబూబా వలి, ఝాన్సీ రాణి సురేష్ పారా లీగల్ వాలంటీర్లు ఆదినారాయణ, భాష, పవన్ పాల్గొన్నారు

## సైబర్ నేరాలు లోన్ యాప్ మోసాలపై అవగాహన

### పాల్గొన్న టూ టౌన్ ఎస్ఐ రాజమోహన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రకాశం జిల్లా ఎస్పి ఏ.ఆర్. దామోదర్ ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు, మార్కాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారి డాక్టర్ యు. నాగరాజు ఆధ్వర్యంలో, మార్కాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు సమన్వయంతో మార్కాపురం పట్టణంలోని పుల సుబ్బయ్య కాలనీలోని 13 బ్లాక్ ప్రజలకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రస్తుతం నేటి సమాజంలో జరుగుతున్నటువంటి మోసాలు గురించి వివరిస్తూ, అత్యాశతో లోన్ యాప్ లు సైబర్ మోసాలు తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తామని నమ్మించి చిట్టిల పేరుతో మోసం చేస్తున్నారు అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి నడపవలెను, ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించవలెను గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని ప్రజలకు అవగాహన కల్పించి, సమాజంలో అందరూ సఖ్యతతో , సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని తెలియజేయడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీలో పలువురు చేరిక

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారావు వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగినది ఈ సందర్భంగా పి.వి.కృష్ణా రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్న పరిపాలనకు ఆకర్షితులై పార్టీలోకి పలువురు చేరుతున్నట్లు వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ లక్ష్యసాధన కోసం యువకులుమేధావులు అందరూ ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలని ఇన్చార్జి కృష్ణారావు కోరారుమార్కాపురం పట్టణానికి చెందిన కొందరు పార్టీలో చేరడం జరిగినది వారిలో పదో వార్డుకు చెందిన లింగయ్య దూదేకుల మీ రావాలి కందుకూరి సాంబ కొండలు ఎస్ భాష పవన్ నాయుడు దేశ బోయినశ్రీను తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు మద్దెల లక్ష్మి జి సతీష్ శివప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి నల్లాని నిర్మల..!

ప్రజా భూమి, చంద్రగిరి:



చంద్రగిరినియోజకవర్గంలో మంగళంకు సంబంధించి ప్రజాదరణ పొందిన నాయకురాలు నల్లాని నిర్మల సోమవారం దాదాపు 100 మంది మహిళ కార్యకర్తలతో ఉమ్మడి జిల్లా జనసేన ఇంచార్జ్, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు ఇంచార్జ్ పొన్నా యుగంధర్ సమక్షంలో, తిరుపతి జిల్లా,జనసేన పార్టీ ఆఫీసులో వందమందితో పార్టీలో చేరారు. గతంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ముక్కుసూటిగాప్రశ్నించిఅవినీతిఅక్రమాలను బయటపెట్టిన నిర్మల, ఇప్పుడు జనసేన పార్టీ అండతో నియోజకవర్గంలో అవినీతిఅనేమాటలేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను విశ్వసించి పార్టీపై నమ్మకంతో మరి అభిమానంతో ఇంతమంది వీరమహిళలురావడంచాలాసంతోషకరమన్నారు.మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ అదేవిధంగా రాజకీయ రంగాలలోకూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.వందమంది ఆధార, అభిమానాలు పొందిన నల్లాని నిర్మల కి పార్టీలోకి సాధరంగా ఆహ్వానిస్తూ, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ అభివృద్ధి మరియు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి మరియు జనసైనికులు నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు అధికసంఖ్యలోపాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయినుంచి రాష్ట్రస్థాయికియోగా పోటీలు:ఎంపీడీవో శేఖర్..!

ప్రజా భూమి, చంద్రగిరి:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్- యోగాపోటీలను గ్రామస్థాయి నుండి,మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో యోగా పోటీలు నిర్వహించబడతాయనిసోమవారంఎంపీడీవో శేఖర్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు పౌరులు ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించేందుకు ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలు మే 26 నుంచి మే 30 వ తేదీ వరకు నిర్వహించబడ తాయనితెలిపారు.

పోటీల తేదీలు:-జూనియర్స్(10 నుండి 18 సంవత్సరాల వయస్సు)26 వ తేదీ ఉదయం 7.30 నుండి సాయంత్ర 6గంటల వరకు సోలో యోగా, అసనాస్, సూర్య నమస్కారం, ప్రాణాయామం, ధ్యానం. మిడిల్ ఏజ్ (19 నుండి 35 వయస్సు), సీనియర్స్ (35 సంవత్సరాల పైబడిన వారు. )27 వ తేదీ ఉదయం 7.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు సోలో యోగా, అసనాస్, సూర్య నమస్కారం, ప్రాణాయామం, ధ్యానం. జూనియర్స్, యంగ్, సీనియర్స్:28, 29 తేదీల్లో ఉదయం 7.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు యోగా, యోగా సాంగ్స్, పెయింటింగ్, యోగా స్కిట్, రోల్ ప్లే.జూనియర్స్, యంగ్, సీనియర్స్:30 వ తేదీ ఉదయం 7.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు యోగా క్విజ్, పోస్టర్, స్లోగన్, షార్ట్ ఫిలిం,ఫోటోగ్రఫీ పై పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలను ఆయా గ్రామపంచాయతీలో నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ స్థాయి విజేతలుమండల స్థాయికి,మండల స్థాయి విజేతలు జిల్లాకు, జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి ఫినాలేకు ఎంపికవుతారు. ఇందులో పోటీ న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 37 వినతులు: కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి,తిరుపతి



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 37 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా పది మంది తమ సమస్యలు తెలుపగా, 27 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు శైలజ, నరసింహ ఆచారి, నరేంద్ర లు కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, నెహ్రూవీధిలో ఇంటి కొళాయి తొలగించినా బిల్లు వస్తోంది పరిష్కరించాలని, వైఎస్ఆర్ మార్గ్ లో టిడిఆర్ బాండ్ ఇప్పించాలని, శ్రీకృష్ణ నగర్ లో చర్చి నుండి వచ్చే శబ్దాల వలన ఇబ్బందులు పడుతున్నాము పరిష్కరించాలని, రాఘవేంద్ర నగర్ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రవీంద్ర నగర్ , వెంకటేశ్వర కాలని నందు సిసి రోడ్లు, నీటి సౌకర్యం కల్పించాలని, జగనన్న కాలనీలో తనకు ఇచ్చిన స్థలం రాళ్ళ మధ్యలో ఉంది వేరొక చోట ఇప్పించాలని, మధురానగరిలో కొద్దిపాటి వర్షానికే నీరు చేరుతున్నాయి పరిష్కరించాలని, కోరమేనుగుంటలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, చంద్రశేఖర్ కాలనిలో యు డి ఎస్ ఓవర్ఫ్లో అవుతున్నది అరికట్టాలని, చెన్నారెడ్డి కాలనిలో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని, సాయి విష్ణు లే ఔట్ లో ఆక్రమణలు నివారించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిష్ నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, ఫైర్ డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

### -నాగేంద్ర కుమార్, మనోజ్ లను అభినందించిన దీపికా వేణు రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఏ.నాగేంద్ర కుమార్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులైన మనోజ్ జూలియట్ (మింటూ) సోమవారం దీపికా వేణు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దీపిక, గుడ్డంపల్లి వేణురెడ్డిలు నాగేంద్ర కుమార్, మనోజ్ లను సన్మానించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తామన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పరిస్థితి తమ వంతు కృషి చేస్తానని నాగేంద్ర కుమార్, మింటూలు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం దీపికా వేణురెడ్డిలు క్రైస్తవ పాస్టర్లు, చర్చి నిర్వాహకులను శాలువాలతో సన్మానించారు. ఇందులో భాగంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు స్టీఫెన్ రాజు, సూర్య ప్రకాష్, శ్రీకాంత్, చర్చి యూత్ శ్యాంబాబు, మెస్సి రోనాల్డో, సురేష్, చక్రి, చర్చి డీకెన్ బోర్డ్ ప్రతినిధులు డేనియల్ శ్రీరామ్, అరుణ్ కుమార్, సాల్మన్ రాజ్, రూబెన్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు-ఎవరి ప్రయోజనాల కోసం భూ సేకరణ...

### -ఆందోళనలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న, హరి

ప్రజాభూమి, హిందూపురం టౌన్







రైతులకు అందుబాటులో ఉంటామని చెప్పి రైతులు, రైతు సంఘం నాయకులు న్యాయం కోసం కార్యాలయానికి వస్తున్నారని తెలిసి తహసీల్దార్ అందుబాటులో ఉండక పోవడంపై రైతు సంఘం నాయకులు, రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చట్టాలను, రైతులను గౌరవించాల్సిన తహసిల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మండి పడ్డారు. హిందూపురం, లేపాక్షి మండల పరిధిలో అధికారులు చేపడుతున్న బలవంతపు భూసేకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజా సంఘాల నాయకులు హిందూపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే నిలిపి వేయాలని, భూ సేకరణ చేపట్ట రాదని, రైతులను మోసం చేసిన తహసిల్దార్ వద్దే వద్దు అంటూ తహసిల్దార్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తహసీల్దార్ వెంకటేష్ అందుబాటులో లేక పోవడంతో తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ఉపాధ్యక్షులు రాచపల్లి సిద్ధారెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, ఓ.పి.డి.ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ, గత వారం రోజుల క్రితం హిందూపురం రూరల్ మండలం మల గూరు, రాచపల్లి, చెలివెందుల, మీనకుంటపల్లి, బాలంపల్లి, లేపాక్షి ముండలం కొండూరు తదితర గ్రామాల్లో రైతులందరూ భూమి పాస్ పుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాలను తీసుకుని రావాలని చాటింపు వేయాల్సిన అవసరం ఏముందన్నారు. భూసేకరణ చేస్తున్నారా, భూ సేకరణ చేస్తుంటే ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారు. అనే విషయాలను రైతులకు వివరించాల్సిన బాధ్యత తహసీల్దార్ పై ఉంటుందన్నారు. అయితే రైతులకు ఏమి చెప్పకుండా భూసేకరణ ఎలా చేపడుతున్నారని అధికారులకు ప్రశ్నించారు. ఏడాదికి మూడు పంటలు పండే రెండు వేల ఎకరాల భూమిని ప్రభుత్వం భూ సేకరణ చట్టం అనే అస్త్రాన్ని ఉపయోగించి స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. పంటలు పండే భూములను లాక్కుంటే తాము ఎలా జీవనం చేయాలని పశ్నించారు. రైతులకు కనీసం ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఎందుకు సర్వేలు చేస్తున్నారని, అధికారులను అడిగితే ఏ ఒక్కరు కూడా సమాధానం చెప్పడం లేదన్నారు. భూ సేకరణ చట్టాన్ని అనుసరించి భూమిని సేకరించాలంటే గ్రామాల్లో రైతులతో సవ వేశాలను ఏర్పాటు చేసి, సేకరించిన భూముల్లో ఫలానా పరిశ్రమలు వస్తున్నాయని వివరించి, రైతులకు ఇష్టముంటేనే భూమిని సేకరించాలని చట్టాలు చెబుతున్నా ఆ చట్టాలను ఉల్లంఘించి బలవంతపు భూసేకరణ చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. తమ ప్రాణాలైనా అర్పిస్తాం కాని తమకు జీవనాధారంగా ఉన్న భూములను లాక్కుంటే సహించే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం భూ సేకరణ ద్వారా సేకరించిన భూముల్లో పరిశ్రమలను తీసుకురాలేని ప్రభుత్వం తాజాగా పరిశ్రమల పేరు తో భూములను తీసుకోవడానికి ఎలా ముందుకు వచ్చిందన్నారు. గతంలో లేపాక్షి హబ్ పేరుతో చిలమత్తూరు మండలంలో 8844 ఎకరాలకు పైగా భూములను రైతుల నుంచి లాక్కున్నారని, అందులో ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమను తీసుకు రాలేదన్నారు. ఇదే టిడిపి ప్రభుత్వం, అప్పటి... ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిలమత్తూరు మండలంలో రాగమయూరి పేరుతో భూసేకరణ చేసి, పరిశ్రమల స్థాపన కోసం భూమి పూజా చేశారని, ప్రస్తుతం అదే స్థలంలో రియల్ ఎస్టేట్ వెంచర్ లు వేసి అమ్ముతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ చేస్తుందా... రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం చేస్తున్నదా అన్నది అర్థం కావడం లేదన్నారు. భూసేకరణ పేరుతో ప్రభుత్వం భూములను సేకరించి, అంబాని, ఆదానీలకు అప్పనంగా అప్పగిస్తూ వ్యవసాయం నుంచి రైతులను దూరం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపను రైతులు వ్యతిరేకం కాదన్నారు. 2013 భూ సేకరణ చట్టం అనుసరించి భూసేకరణ చేస్తే స్వాగతిస్తామన్నారు. అలా కాకుండా బలవంతపు భూసేకరణ చేయాలని చూస్తే పంజాబ్ రైతులు చేసిన ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. దాదాపు 5 గంటల పాటు రైతులు కార్యాలయం ముందు ఆందోళన చేశారు. చివరకు తహసీల్దార్ మధ్యాహ్నం కార్యాలయానికి వచ్చారు. ఆయనకు సమస్యలను వివరించి వినతిని ఇచ్చారు. ఈ విషయంపై తహసీల్దార్ వెంకటేశు రైతులకు వివరిస్తు 2021లో ప్రభుత్వం స్పోర్ట్స్, ఐటీ కంపెనీల ఏర్పాటు కోసం భూమి సర్వే చేయడం జరిగిందని, . ప్రస్తుతం ఈ కంపెనీలకు సంబంధించి సమాచారం కోసం కొంత మంది అధికారులు గ్రామాల్లో సర్వే చేయడం జరిగిందని, రైతులు చెప్పినట్లు ఎలాంటి బలవంతపు భూసేకరణ చేయడం లేదని పేర్కొన్నారు. దీంతో రైతులు శాంతించి ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మాజీ సర్పంచ్ చిన్నపరెడ్డి, రైతులు రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, రంగప్ప, రామప్ప, శ్రీరామ రెడ్డి, రాజురెడ్డి, శివలింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రకళ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 268 అర్జీలు

### ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువులోపు పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి

రాష్ట్రప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్)కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లాకలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ



కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,రోజ్ మా%శీ%డ్, సుధారాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.శాఖల వారీగా అర్జీల వివరాలు వెరసి మొత్తం 268 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677